ఉ చి త ము

ఒక మహారాజుగారి సౌదములో ఒక సాగువుచే యిర్వబడిన గోల్డు మెడలిస్టుమన్ (గవర్నమెంటు రిజిస్టర్డు) ఏర్పాటైనదు తప్పకపోగొట్టి కోర్కెలను యీడేర్చును. జాబులు యింగ్లీషులో వ్రాయుడు. 8(2-150)

ANAND SWAMI,
P. B. 61, Lahore

ఆంధ్రపత్రిక.

316294

The Andhra Patrika, Madras. Regd. No: 1118. Vol 32. MONDAY. 30th July, 1945. No. 101. వెల ఒకఅణా. Founder : K. Nageswara Rao.

మీరు మెట్రిక్యులేట్‌లు-కాదా! కానిచో

మెట్రిక్యులేషన్ S.S.L.C పరీక్షలకు క్లాసుల్లోను, పోస్టుద్వారాను, గ్యారంటీ దాంపుక్రింద ప్రత్యేక శిక్షణ దొసంగుదును, ఇంకవరకు ఏవిధదిగా నరే.

ప్రిన్సిపాల్,
సెంట్రలు ట్యుటోరియల్ కాలేజి,
అరండలుపేట, గుంటూరు.

రాజకీయఖైదీలనూ, డిటెన్యూలనూ వెంటనే విడుదల చేయాలి

బట్టలకరువుకు బాధ్యత భారతప్రభుత్వానిదే

ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కౌన్సిల్ తీర్మానాలు

కలకత్తా, జులై 29: రాజకీయఖైదీలనూ, డిటెన్యూలనూ అందరినీ వెంటనే విడుదల చేయాలనీ, అమలుకాని సమనులను ఉపసంహరించాలనీ, కాంగ్రెస్ మెదలైన రాజకీయ సంస్థలపై నిషేధాలు రద్దుచేయాలనీ, పౌరస్వత్వాలను తిరిగి సమకూర్చాలనీ, కేంద్ర, రాష్ట్ర శాసనసభలకు కొత్త ఎన్నికలు జరగాలనీ కోరుతూ ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జనరల్ కౌన్సిలువారు నిన్న నిక్కడ జరిగిన సమావేశంలో తీర్మానం చేశారు.

ప్రపంచట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు డాంగే, ఖేడ్గికార్ గార్లనూ, అంతర్జాతీయ లేబర్ కాన్ఫరెన్సుకు ఎస్. ఎం. జోషీనాయకత్వాన మిరాజ్కర్, అబ్దుల్ మోమిన్, ఖేడ్గికార్, శివనాథ్ బన్నర్జీగార్లనూ ప్రతినిధులుగా పంపడానికి నిర్ణయించారు. శివనాథ్ బానర్జీ విడుదల కాకపోతే ఆయనస్థానే పి. ఆర్. కె. శర్మ వెళ్లాలని నిర్ణయించారు.

నిమ్లాసమావేశం మీద తీర్మానం రాగా సభివారు నిరాకరించారు.

సోవియట్ సేనలు అనక్రమపరాక్రమంతో నాజీ దురాక్రమణను అరికట్టినందుకు ఆభినందిస్తూ తీర్మానించారు. యూరప్‌లోని విముక్తదేశాలలో బ్రిటిషువారి విక్షేపకార్య కలాపాలను ఖండించారు.

భారతదేశ దెనుమతి విధానం ప్రజాప్రతినిధులతో సంప్రతించిన మీదట నిర్ణయం కావాలన్నారు.

యూరప్ యుద్ధం ముగియడం కారణంగా యుద్ధోత్పత్తి కర్మాగారాలలో పనులుపోయిన కార్మికుకు భారత ప్రభుత్వమూ, రాష్ట్ర ప్రభుత్వాలూ తగిన ఉద్యోగాలు చూపిపెట్టాలన్నారు. లేకపోతే కొంత బోనస్ ఇవ్వాలన్నారు.

దేశంలోని బొగ్గుగనుల ప్రాంతాలలో ట్రేడ్ యూనియన్లపై ఉన్న నిషేధాలను ఖండించారు.

బట్టకరువును గురించిన దీర్ఘమైన తీర్మానంలో, బట్టకరువు ప్రబలమవడానికి మిల్లు యజమానులూ, వర్తకులూ అధిక లాభాలు పొంద ప్రయత్నించడం, చాటు వ్యాపారంచేయడం; ప్రభుత్వం ఆ వ్యాపారస్థుల మోసాలాటం పోగొట్టుకొనడానికి ఇష్టపడకపోవడమూ ఇవే ప్రధాన కారణాలన్నారు. ఈ వైఖరి వహించినందుకు ప్రభుత్వాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజాప్రతినిధులతో సంప్రతించి బట్ట అందరికీ లభ్యమయేలా చురుకైన చర్యలు తీసుకోవాలన్నారు.

ఎగుమతులు ఆపివేసి ప్రజలకు ఎక్కువ బట్ట సరఫరా చేయడం, సైనికులకు కావలసిన బట్టను దిగుమతిచేయడం, పనివాళ్ళను గూడగట్టుకుని ఉత్పత్తి పెంపొందించి, దేశమంతటా బట్ట రేషనింగు అమలుచేయడం వెంటనే చేయవలసిన పనులని సూచించారు.

రమ న్యాయమైన అవసరాలకోసం యజమానులతో శరించి నిలిచిన కోలార్ బంగారుగనుల పనివాళ్లకు ఆసరాచెప్తూ మైసూర్ ప్రభుత్వం ఈ విషయంలో పనివాళ్లకు న్యాయం జరిగేలా చేయాలన్నారు.

పారిశ్రామిక కేంద్రాలలో పనివాళ్ళకు వాసయోగ్యంగా ఉండేఇళ్లు, చవకగా లభించేటట్లు చేయడానికి ప్రభుత్వం గట్టిగా పూనుకోవాలన్నారు.

భారత స్వాతంత్ర్యం: కార్మికపక్ష వైఖరి

వార్దా వర్గాలభావం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

వర్ధాగాంధీ, జూలై 29: బ్రిటిషురాజు ఆరవ జార్జి ఆగస్టు 8 న పార్లమెంటులో ఉపన్యసిస్తాడు. ఆ ఉపన్యాసంలో, కొత్త కార్మిక ప్రభుత్వం భారతదేశం విషయంలో అవలంబించనున్న కొత్త విధానసూచనలు ఉండేటట్లయితే ఆతేదీ మరొక సారి చరిత్ర ప్రసిద్ధమౌతుంది.

కాని, బ్లాక్ అండ్ టోల్ సమావేశం సందర్భంలో కార్మిక నాయకులు చేసిన ఉపన్యాసాలనూ, నిమ్లా సమావేశ వైఫల్యంమీద అట్లీ అన్నమాటలూ దృష్టిలో ఉంచుకొని చూస్తే ఏమంత నిరాశీంచవలసిందిలేదని ఇక్కడ భావిస్తున్నారు.

కాంగ్రెస్ తన పాత్రను చక్కగా నిర్వహించి ప్రపంచ సదభిప్రాయాన్ని పొందినది. కనుక ఇక వేచిచూడవలసే మనపని అంటున్నారు.

కార్మికపక్షం భారత సమస్యా పరిష్కారానికి కొత్త తెన్నులు తొక్కవచ్చునని రాష్ట్రపతి ఆజాద్ అన్నాడు.

కాని, కార్మికపక్షం తనకు వచ్చిన అపారమైన మెజారిటీతో భారత స్వాతంత్ర్యాశయానుగుణంగా ప్రవర్తించడానికి ఎంతవరకూ అవకాశం ఉంటుందో చూడవలసి ఉన్నదని ఇక్కడ వ్యాఖ్యానిస్తున్నారు.

ఇండియా కార్యదర్శి పదవికి జరిగే నియామకంతో కొత్త ప్రభుత్వ వైఖరి వెల్లడౌతుందని భావిస్తున్నారు.

దేశాయి-లియాకత్ ఒడంబడిక: గాంధిజీ వివరణ

గౌరవప్రదమైన పరిష్కారసాధనే భూలాభాయిగారి ఉద్దేశమట

"ఒడంబడిక నిర్ణయసమయంలో నాసలహా తీసుకున్నారనడం పొరబాటు"

'ఆంధ్రపత్రిక' విలేఖరి ప్రశ్నలకు మహాత్ముని సమాధానాలు

వర్ధా, జూలై 28: "భూలాభాయి దేశాయిగారిని గురించి నేను ఈ ఒక్కమాటమాత్రం చెప్పగలను. భారతదేశ రాజకీయ ప్రతిష్టంభనను గౌరవప్రదంగా పరిష్కరించాలనీ, తద్వారా కాంగ్రెస్‌కు సహాయపడాలనీ మాత్రమే దేశాయిగారు ఉద్దేశించారు," అని దేశాయి-లియాఖత్ సూత్రాన్నిగురించి మహాత్మాగాంధి తెలియజేశాడు.

గాంధిజీని వేసిన ప్రశ్న ఇది: "కొత్త ప్రభుత్వాన్ని ముందు ఏర్పాటుచేసి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులను తర్వాత విడుదల చేయడానికి భూలాభాయి-లియాఖత్ సూత్రంలో ఉద్దేశించారని డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు ఈమధ్య అన్నారు. ఇది కాంగ్రెస్‌ను అప్రతిష్ఠంగా ఎంచి తోసివేయడానికి జరిగిన ఎత్తుమానమేనని, కాంగ్రెస్ వెన్నుపై దొంగపాటు పొడవడమేనని కొంత మంది అన్నారు. ఈ విధంగా భూలాభాయి—లియాఖత్ సూత్రాన్ని గురించి అనేక మంది అనేక వ్యాఖ్యానాలు చేస్తున్నారు. పంచగనినుంచి మీరు ఇదివరలో ఒక ప్రకటన చేస్తూ భూలాభాయి-లియాఖత్ ఆరి సూత్రానికి మీఆశీర్వాదం లభ్యమైనట్లు తెలియజేశారు. భారతదేశ సాంఘిక సమస్యా పరిష్కారానికి ఈ సూత్రం దోహదం చేస్తుందని మీరు అభిప్రాయపడుచున్నట్లుకూడా తెలియజేశారు. భూలాభాయి-లియాఖత్ ఒడంబడిక జరిగినప్పుడు ఎవరి కప్పుడు వారికి మీ సలహా లభ్యమైనట్లూ, వారిలో సమాలోచనలు జరిగినట్లుకూడా చాలామంది అంటున్నారు. ఇది కాంగ్రెస్‌ను రోసివేయడానికి వేసిన ఎత్తేనన్న వ్యాఖ్యానం సరియైనదేనా?"

గాంధిజీ సమాధానం: "ఈ ప్రశ్న మీరు అడగవలసిన వారిని అడగడంలేదు. ఆ ఒడంబడికను ఎవరు చేసుకున్నారో వారే ఇందుకు సమాధానం చెప్పడానికి సమర్థులు. డాక్టర్ పట్టాభి ఏదో అన్నాడంటున్నారు. తాను అలా అనలేదని వారు రేపు చెప్పవచ్చు.

చైనా సేనలగొప్ప విజృంభణ

చైనాలో మిత్రదండయాత్రకు దారితీయవచ్చు

లండన్, జూలై 29: దక్షిణచైనాలో 36 చైనా డివిజనులతో యిప్పుడు అయిదు దేశాలలో సాగుచున్న బ్రహ్మాండమైన విజృంభణ చైనాలో మిత్రదండయాత్రకు దారితీయవచ్చునని ఎంచబడుచున్నది.

ఈ వ్యూహం సాగిస్తున్న చైనాబలాలు క్యాంటనుకు 250 మైళ్లు వాయవ్యంలో కల క్వీలిన్‌లోకి ప్రవేశించాయి. నగర వీధులలో ఛీరపోరాటం సాగుచున్నది. చైనాబలాలు క్యాంటను హాంకాంగ్ రైల్వేను స్వాధీన పరుచుకొని తరువాత ఇండోచైనాలో ప్రవేశించి, ఉత్తర ఇండోచైనాలోగాని, హాంగ్‌కాంగ్ వద్దగాని మిత్రబలాలు దిగుటానికి అనుకూలపడే సముద్రతీర స్థావరాలను సిద్ధపరచాలని ఉద్దేశించి యున్నవి. (రాయిటరు)

అట్లీ, బెవిన్‌లు పాల్గొంటున్నారు

బ్రిటిష్ ఆక్రమిత జర్మనీలో ఫాసిస్టు ప్రతికూలపక్షాలపై నిషేధం తొలగాలని జర్మన్లకోరిక

పాట్స్‌డామ్, జులై 29: నాయకత్రయ సమావేశం మళ్ళీ నిన్న రాత్రి ప్రారంభమైందని అధికారరీత్యా ప్రకటించారు.

సమావేశంలో పాల్గొంటున్న వారిలో ట్రూమన్ కొత్త ప్రధాని అట్లీ, కొత్త విదేశాంగ మంత్రి బెవిన్ తప్ప ఇక కొత్తవా రెవరూ లేరు.

నిన్నరాత్రిటి సమావేశంలో విదేశాంగ మంత్రులు కూడా పాల్గొన్నారనీ, ఈ సమావేశానికి చాలా ప్రాధాన్యం ఉందనీ విశ్వసిస్తున్నారు.

చర్చిలు, ఈడెను బుధవారంనాడు ఇక్కణ్ణించి వెళ్లిపోయారు. అప్పటినుంచీ నిన్నటివరకూ వివిధ ప్రతినిధి వర్గాలకు చెందిన ఉద్యోగులు సమావేశ కార్యక్రమం కొనసాగేందుకు అవసరమైన పనులను సాగిస్తూ వచ్చారు.

దూరప్రాచ్య యుద్ధం: రష్యా జోక్యం?

త్వరలో కలిగించుకోవచ్చునని సూచన

లండన్, జులై 28 ప్రత్యక్ష సైనిక చర్యవల్లగాని, రాజకీయ విధానంవల్లగాని సోవియట్ రష్యా త్వరలో దూరప్రాచ్య యుద్ధంలో పాల్గొనవచ్చునని "ఈవనింగ్ న్యూస్" పత్రిక రాజకీయ విలేఖరి తెలియజేస్తున్నాడు. ఈ త్రిరష్యా చైనాలో తమకోర్కెలను సంతృప్తికరంగా పరిష్కారం చేసుకోవాలనే ఉద్దేశంతో రష్యా జోక్యం కలిగించుకోవచ్చునని కూడా ఈ విలేఖరి వ్రాస్తున్నాడు.

రష్యాకు పోర్టుఆర్థర్ కావాలి; దాని కూర్పు పరిహరించాలంటే రష్యా ఎలా మిత్రభావంగల రాజ్యాలను ఏర్పాటు చేసుకోవాలి. (యు. ప్రె.)

అట్లీ మంత్రివర్గం: పదవీస్వీకారం

లండన్, జులై 29. ప్రధాన మంత్రి క్లిమెంట్ అట్లీ తన మంత్రివర్గ సభ్యులతో సహా నిన్న బక్కింగ్‌హాం భవనంలో పదవీస్వీకారం చేశాడు.

బ్రిటిష్ పాలనలోని జర్మనీలో రాజకీయవిధానం మారాలి

అట్లీ, బెవిన్ నిన్నరాత్రి ఇక్కడికి రావడంతోనే జర్మన్ ప్రజలు వారిచుట్టూ మూగి, 'మీ ప్రభుత్వం బ్రిటిష్ ఆక్రమిత జర్మనీలో అమలు అవుతున్న రాజకీయ విధానాన్ని మార్చివేయాలి' అని కోరారు.

'బ్లిట్జ్ బీటింగ్' పత్రిక ప్రధాన సంపాదకీయ లేఖకుడు రుడోల్ఫ్ పెహర్ స్టాగ్ ఇట్లా వ్రాశాడు: 'ఫీల్డు మార్షల్ మాంట్గోమరీ సైనికాధిపత్యంకింద ఉన్న జర్మనీలో ఫాసిస్టు వ్యతిరేకపక్షాలపైనా, ప్రజాస్వామిక వాదులపైనా ఉన్న నిషేధాలను బ్రిటిషుప్రభుత్వం తొలగించాలి.'

ఈ పత్రిక రష్యన్ల చెప్పుచేతల్లో ఉన్నది. కనుక ఈ పత్రిక సంపాదకుడు చేసిన సూచన రష్యన్ల సమ్మతిపైనే జరిగి ఉంటుంది. పరాజిత జర్మనీలో రాజకీయ జీవనం త్వరలో మళ్ళీ కొనసాగడానికి కార్మిక ప్రభుత్వం సమ్మతిస్తుందా లేదా అని పరీక్షించడానికే ఈ సూచన జరిగి ఉండవచ్చు.

జర్మన్ ప్రజానీకం హిట్లరిజాన్ని రూపుమాపవలసిన అవశ్యకతను గుర్తించినదనీ, బ్రిటిషు ఆక్రమిత జర్మన్ ప్రాంతంలో జర్మన్ ఫాసిస్టు ప్రతికూల పక్షాలపై నిషేధం తొలగించడం ద్వారా బ్రిటిష్ కార్మికపక్షం అందుకు లోపడుతుందన్న ఆశ ఒక్కటే వారికి ఉన్నదనీకూడా హెరల్డ్ స్టాట్ వ్రాశాడు.

అమెరికన్‌వర్గాల ఊహలు

నివాసస్థానంగల అట్లీ, దాపరికం ఎరుగని బెవిన్ పాల్గొనడంవల్ల నాయకత్రయ సమావేశం ఏవిధంగా జరుగుతుందా అని అమెరికన్ పరిశీలకులు ఊహాగానం చేస్తున్నారు.

సమావేశం ఇప్పటికే చాలా ముందుకు పోయిందనీ, చర్చిల్, ఈడెన్ ప్రారంభించిన సంప్రతింపులను కొనసాగించి, ముగింపుకు చేరడంలో, అట్లీ, బెవిన్‌లకు అట్టే చిక్కులు లేవన్న అభిప్రాయం బలంగా ఉంది.

పత్రికలు ఇంకా, జర్మనీసమస్య విషయమై నెలకొనవున్న ప్రతిష్టంభనకోసం ఎదురుచూస్తున్నాయి.

బ్రిటిష్ చిత్తశుద్ధి: తొలిపరీక్ష

భారతసమస్య విషయమై కార్మికప్రభుత్వకర్తవ్యం: బ్రెయిల్స్‌ఫర్డ్ సూచన

లండన్, జులై 29. ప్రఖ్యాతబ్రిటిష్ జర్నలిస్టు హెచ్. ఎన్. బ్రెయిల్స్‌ఫర్డ్ బ్రిటిష్ కార్మికప్రభుత్వాన్ని గురించి "రినాల్డ్స్ న్యూస్" పత్రికలో ఈవిధంగా వ్రాశాడు. "మన చిత్తశుద్ధినీ, చాకచక్యాన్ని కనుగొనడానికి భారతసమస్య తొలిపరీక్షగా పరిణమిస్తుంది. లార్డ్ వేవెల్ కృషి విఫలంకావలసిందే కాదు. గాని, విఫలమైంది. ఇక తక్షణమే మనము సాగించవలసిన కర్తవ్యమేమిటి? మూడు విషయాలు స్పష్టపడుచున్నవి. (1) రాష్ట్రీయమంత్రివర్గాలను తిరిగి ఏర్పాటుచేయడం; (2) రాజకీయఖైదీల నందరిని విడుదల చేయడం, (3) కాంగ్రెస్ సంస్థలపై ఆంక్ష తొలగించడం.

ఇవన్నీ ఇలా పురికొగా మన చిత్తశుద్ధికి నిదర్శనంగా మనం ఒక సూచనను తక్షణమే చేయవచ్చు. అమెరికా కట్టకడపటి ఇండియామంత్రిగా ఎంచి, ఇండియా కార్యాలయాన్ని రూపవేయవచ్చు. అతడు ఓడిపోవడమే ఒక గొప్పసంఘటన. ఇండియా వనవహారాలను అధినివేశరాజుకు మార్చివేసి, పాతచరిత్రకు ఇంతటితో స్వస్తి చెప్పవచ్చు. ఇందువల్ల భారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వడమే మన సంకల్పమని బాహాటంగా కనబరచడానికి కీలవుతుంది.

దేశాయిగారికి ఆ ఉద్దేశమే లేదట

మహాత్ముడు ఇంకా ఇలాకూడా తెలియజేశాడు: "పత్రికా విలేఖరులు సర్వగా తాము చెప్పదలచుకున్న విషయమంతా సరియైనదేనని, తప్పలేదని నిర్ధారణ చేసుకున్న తర్వాత చెప్పడం అవసరమని నా సూచన. ముఖ్యంగా ఈ పరిస్థితులలో విలేఖరులు ఇలా నిర్ధారణ చేసుకోవడం మరి అవసరం. కాంగ్రెసును చాటుగా వెన్నులో పొడవాలనిగాని, దాన్ని తోసి రాజనాలనిగాని భూలాభాయిగారు ఈపనాన్మాత్రమైనా ఉద్దేశించలేదు. రాజకీయ రంగంలో భూలాభాయిగారుకూడా కాంగ్రెస్‌వల్లనే పైకివచ్చారు కాబట్టి, ఇలాంటి దురుద్దేశాన్ని ఆయనఎన్నడూ పెట్టుకొని వుండడు. వారు ఏపైనా కుతంత్రంపన్నుదామన్నారని తెలిసి వారితో నేను కలసిపట్లయితే, నేను ఆత్మహత్య చేసుకోవడమే అవుతుంది. గౌరవప్రదంగా భారతదేశ రాజకీయ ప్రతిష్టంభనను పరిష్కరించాలన్నది మాత్రమే భూలాభాయి దేశాయిగారి ఉద్దేశం. తద్వారా దేశాయిగారు కాంగ్రెసుకు సహాయపడాలనే ఉద్దేశించారు.

దేశాయి-లియాఖత్ సూత్రాన్ని తయారుచేసేటప్పుడు అవసరమైనప్పుడల్లా నాసలహాను వారు పొందారనీ, సమాలోచనలు జరిపారనీ అనడం పొరబాటు. ఆ "ఒడంబడిక" సందర్భంలోనే భూలాభాయి దేశాయిగారు ఒకటికి రెండుసార్లు నన్ను చూచినమాట మాత్రం నిజం."

ఈ ఒడంబడికలో (దేశాయి - లియాఖత్ సూత్రం) కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుల విడుదల భాగమేనా అనీ, కొత్త ప్రభుత్వంలో పనిచేసే ముస్లింసభ్యుల సందర్భాన ముస్లింలీగే నామినేట్ చేయాలనే ఒప్పందంకూడా జరిగిందా అనీ, దీని విషయమై రకరకాల ప్రకటనలు వెలువడుచున్న ఈ సమయంలో ఆ సూత్రమేదో బయటపెట్టడం మంచిది కాదా అనీ ప్రశ్నించగా గాంధిజీ ఇలా తెలియజేశారు. "ఈ ఒడంబడిక బయటపడలేదు. కాబట్టి, దాని విషయమై ఎంతవరకు చెప్పితే బాగా వుంటుందో అంతా చెప్పి వేశానమకుంటాను. దాన్ని తయారు చేసినవారు ప్రచురిస్తారని ఆశిస్తున్నాను."

చర్చిల్ ప్రతికక్ష నాయకుడై వుండవచ్చు

లండను, జులై 28: కార్మిక ప్రభుత్వం అమలు జరిపే సోషలిస్టు విధానాన్ని చర్చిలు కామన్సుసభలో ప్రతికక్ష నాయకుడుగా వుండి ప్రతిఘటించాలనే ఉద్దేశిస్తున్నాడని "డెయిలీమెయిల్" రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు. చర్చిలు ఈ విషయమై ఇంకా ఏ విధమైన ప్రకటనను చేయలేదు.

చర్చిలుకు లార్డు బిరుదు రావచ్చునని కూడా కొందరు అంటున్నారు. అపుడు అతడు లార్డ్సు సభలో ప్రశాంతంగా కాలం గడిపవచ్చు.

వాషింగటన్, జులై 28: అమెరికా సెనేట్ ఇవ్వాళ క్రిస్కో ప్రణాళికకు ఆమోదం తెలిపింది.

"భారతసమస్య పరిష్కరించాలి"

బ్రిటిష్ కార్మికప్రభుత్వకర్తవ్యం: వర్కింగ్‌కమిటీసభ్యుడు ఆసఫాలీ హెచ్చరిక

న్యూఢిల్లీ, జులై 28: "లేబరుపార్టీవారు ఎన్నికలలో గెలిచినంగుకు వారికి నేను స్వాగతిస్తున్నాను" అని ఆసఫ్ ఆలీ ఈరోజు ఉదయము వార్తా విలేఖరితో అన్నాడు. ఈయన కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యుడు. నెలరోజుల నుంచి సిమ్లాలో ఉన్నాడు. ఈరోజు ఉదయమే యిక్కడికి వచ్చినాడు. ఈ విషయమై యీయన ఇంకా ఈవిధముగా చెప్పినాడు.

"సిమ్లాసమావేశము భగ్నముఅయిపోయినందునసేను ఒకకారణమునుంచి విచారపడనము లేదు. ఇప్పుడు అధికారములో నుంచి తొలిగిపోయిన బ్రిటిషు గవర్నమెంటు వారినిగన్నక సిద్ధాంతాలతోనూ, దౌర్భాగ్య పద్ధతులతోనూ ఆ ప్రతిపాదనలు ఆచ్ఛాదితములు అయినవి. భారతదేశములో గవర్నమెంటు కొలువులలో బ్రిటిషువారు మహాబలవంతులు. వారు దేశాభివృద్ధి విక్షేపకులు.

వేవెల్ ప్రభువు వీరిని ఎదుర్కొనవలసి వచ్చింది. ముస్లిలీగువారు పరిస్థితులు ఈ విధముగా పరిణమిస్తుందని గమనించలేకపోయినారు. ముసల్మానులకున్నూ దేశములో అందరికన్నీ సంతాపము కలగచేయడముకన్నా ముస్లిలీగువారు చేసింది ఏమిన్నీ లేదు. ఇంతకన్నా నేను ఏమీ చెప్పదలచుకోలేదు. అసలు విషమముగా ఉన్న సమస్యను గురించి ఏమి చెప్పినా మరింత విషమము అయిపోతుంది.

బ్రిటిషుప్రభుత్వములో మార్పువచ్చినందువల్ల ఈనాటి విషమపరిస్థితులు సరిపోవడానికి చేసే ప్రయత్నాలన్నీ సఫలములు కావలెను. ఈ నాడు బ్రిటనులో అధికారములోకి వచ్చినవారు ఇంగ్లాండు యిండియాలకు సంబంధించిన యీ నాటి పద్ధతినీ ఉత్తమత్రా ఉండవలసిన పద్ధతినీ నిర్ణయము చేసివేస్తారని నేను ఆశపడుచున్నాను. ఏవో చిక్కులవల్ల యింతవరకూ జరిగిన ప్రయత్నాలన్నీ విఫలములయిపోయినవని తీరుకొనడానికి కీలులేదు. అటుబ్రిటిషు నీతిజ్ఞులు ఇటు ఇండియన్ రాజకీయవేత్తలు తమతమ ప్రయోజకత్వాలను దూపించవలసిన సమయము ఆసన్నమైనట్లు అయింది. ఈ విషయములో బ్రిటిషునీతిజ్ఞుల బాధ్యతా భారము అమితము. భారతదేశము స్వాతంత్ర్యము అయి ప్రపంచములో తిక్కిన అన్నిదేశాలతో పాటున్నూ సరిసమాన ప్రతిపత్తి సంపాదించేటంతవరకున్నూ బ్రిటిషు నీతిజ్ఞుల బాధ్యతాభారము అట్లాగే ఉంటుంది.

ఐరిష్ సమస్య ఇక పరిష్కారం?

లండన్, జులై 28. బ్రిటనులో కార్మిక ప్రభుత్వం ఏర్పడింది కాబట్టి, ఇక ఐర్లండు సమస్యపరిష్కారం కావచ్చునని లండన్ రాజకీయవర్గాలవారు అభిప్రాయపడుతున్నారు. ఐర్లండు - అల్స్టర్‌ల కలయిక లక్ష్యం కావచ్చు.

ఐరిష్ కార్మిక నాయకులు అట్లీతో ఇప్పటికే సమాలోచనలు ప్రారంభించారనికూడా తెలుస్తున్నది.

సంతాన ప్రదాయిని

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలం వరకు బిడ్డలుకలుగని స్త్రీలు మా మందును వరసగా యేడురాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8 వ రాత్రినుండి నియమం లేక్కర్లేదు.

ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7మోతాదులుండును.

వెల రు. 2/8/- పోస్టేజి రు 0-9-0 వేరు.

ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లి. 1 (2-30)

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

ఈ నిరాతో వ్రాయడానికి ప్రత్యాహంగా వుంటుంది.

జాబ్‌కో ఫౌంటెంక్

ఇదే ప్రతి వాడుకదారుని నిశ్చితాభిప్రాయం

జయ భారత సంస్థ చెన్నై, మద్రాస్ ప్రాంతం, బెంగుళూరు.

మదరాసు మునిసిపలు కాలేజి

మేయరు సూచన కార్పొరేషన్ అంగీకరించుట

మదరాసు, జులై 28: మదరాసులో మునిసిపలు సెకండ్‌గ్రేడు కాలేజి స్థాపించుటకు "మేయరు నిధి", వసూలుచేయుటకు మేయరుకి అధికార మిచ్చుచు నిన్న సాయంకాలం కార్పొరేషనుసభలో తీర్మానించబడెను. స్కీము తయారుచేయుటకు ఒక ఉపసంఘము నియమింపబడెను.

కార్పొరేషనుయొక్క పని కేవలం రోడ్లువేయడం, ఊడ్పించడమే కాదు, విద్య పొసంగుటకూడా అనియు, యీ యేడు సుమారు 2,500 విద్యార్థులకు కాలేజీలలో స్థలంలేక నిలచిపోయి రనియు, కనుక కార్పొరేషను ఒక కాలేజి నడిపించుట కష్టం కాదనియు, లాభంగా నుండు ననియు మేయరు తెలిపెను.

టి. వెంగల్వరాయనుగారు తీర్మాన రూపంలో మేయరుసూచనను ప్రతిపాదించుచు, యీపని చేసినందుకు అనేక తరములవారు యీ మేయరుని మెచ్చుకొందు రనిరి. మేయరు కె. వెంకటస్వామి నాయుడుగారు, చక్రయ్యచెట్టిగారు, అబ్దుల్ హమీదుఖాను, ఇ. కృష్ణయ్యరుగారు, స్టాండింగు కమిటీల అధ్యక్షులందరు గల ఉపసంఘం కాలేజి స్థాపించి నిర్వహించుటకు నియమించాలని తీర్మానం ప్రతిపాదించిరి.

వి. చక్రయ్యచెట్టి, ఎ. ఆర్. వి. ఆచారి, ఇ. కృష్ణయ్యరుగార్లు తీర్మానం బలపరచిరి. చిన్న మునిసిపాలిటీలు కాలేజీలు నిర్వహించుచుండ కార్పొరేషను నిర్వహింపలేక పోదనిరి.

15 లక్షల ఖర్చుతో యీ భారం కార్పొరేషను వహింపరాదు. ప్రభుత్వం వారు ఆలోటు మాసుకుంటారని హమీదు ఖానుగారు, గోపతి నారాయణ స్వామి చెట్టిగారు, కోదండరామ మదల్యారుగారు తీర్మానాన్ని ఎదిరించిరి.

మేయరునిధి వసూలుచేయుట కనుమతించి స్కీము తయారు చేయుటకే ఒక సంఘాన్ని నియమించాలని ఎ. ఆర్. వి. ఆచారిగారు సవరణ ప్రతిపాదించిరి. సవరణ ఏకగ్రీవంగా అంగీకరించబడెను.

సుంగంబాకం హైస్కూలులో గానము ఐచ్ఛిక విద్యగా నేర్పాలనీ కమిషనరు గారాలించిన సూచన అంగీకరించబడెను.

మిలిటరీ దుర్నయం

మదరాసు, జులై 28: నీగ్రో సైనికులు యిద్దరున్ను, మిలిటరీ చెప్పల కంట్రాక్టరు ఫజలు ఇల్లాయి వేరొకడును 20 సం॥ ముష్టిదాన్ని నిన్నరాత్రి అమాంతంగా ఎత్తుకపోయి చెరచినందున, ఆమె తరువాత గోషాఆస్పత్రిలో చేర్పబడినది. మిలిటరీ పోలీసువారు ఫజలుల్‌ని అరెస్టు చేసిరి. మిగిలినవారు దొరకలేదు.

చూళయిలోని 20 సం॥ అమృతం అను స్త్రీ ఒడలు కాలినందున ఆస్పత్రిలో చేర్పబడింది.

పెట్రోలు ఎక్కువయిస్తారు

పైవేటు మోటారు కారులకు, మోటారు సైకిల్సుకి పెట్రోలు రేషను ఆగస్టు 1 నుండి రెండింతలు యిస్తారు. కూపను విలువ యథాప్రకారం ఉండును. కూపనులు ప్రస్తుతంలేవు. కనుక, క్రొత్త రేషను వెంటనే యివ్వజాలరు. తరువాత నిత్తురు అని అధికారులు ప్రకటించుచున్నారు. ఆగస్టు 1 నుండి 1½ సెలవరకు ఒకమారు, తరువాత 6 వారాలకు ఒకమారు, రెండుదఫాలుగా యిస్తారు.

క్వినైనువిక్రయం

క్వినైను విక్రయించుటకు లైసెన్సుగల వారు తప్ప యితరులెవ్వరు 1000 గ్రాయిన్సుకి మించిన సరకు దగ్గరనుంచుకోరాదనియు, ఉంటే జిల్లా వైద్యాధికారికి తెలిపి అనుమతి పుచ్చుకోవాలనియు ప్రభుత్వం వారు ప్రకటించుచున్నారు. ప్రయాణాలపుడు 200 గ్రెయిన్లు దగ్గర నుంచుకోవచ్చును.

డా॥ ఖరేకు సన్మానం

వైస్రాయి సంఘ సభ్యులగు డా॥ ఖరే గారు మదరాసు పచ్చవపుకు కార్పొరేషను సంఘం తరఫున సన్మానించవలెనని 12 గురు సభ్యులు నోటీసు పంపిరి.

కార్పొరేషను వకీలు

కార్పొరేషను వకీలుగా వి. వి. రాజమన్నారు గారి స్థానే డా॥ వి. కె. జానుబారిస్టరుగారిని కమిషనరుగారు నియమించిరి.

పాలపాక్టరీ

మదరాసులో ఎక్కువ డిబ్బుకైనా మంచిపాలు దొరకకుండా వుండేదుస్థితిని గూర్చి మేయరు రాధాకృష్ణపిళ్లైగారు ప్రభుత్వంవారికి తెలియజేయగ, ఆ విషయమై లేనచర్యగూర్చి ప్రభుత్వంవారు ఆలోచించు చున్నారని జవాబువ్రాసిరి.

మంచిపాలు ప్రజలకందనియు నుద్దేశంతో ప్రభుత్వంవారొక పాలఫాక్టరీని మద్రాసులో స్థాపించుచున్నారని ఎ. పట్టాభి. డిప్యూటీగారు నిన్నను వర్తకుల సంఘసభలో ఉపన్యసించుచు తెలిపిరి.

గోకులపాడు ఖూనీ

సాక్ష్యంలేదని ఫిర్యాదు కొట్టివేత

కర్నూలు, జులై 25: కర్నూలు తాలూకా గోకులపాడు గ్రామస్తుడు కురవ శివన్నను రెడ్డి ఈశ్వర రెడ్డి మరి 12 గురు ఆ ఊరివారు చంపినారని శివన్న సోదరుడు యెల్లప్ప కర్నూలు స్టేషనరీ సబ్ మేజిస్ట్రేటు యన్. కృష్ణమూర్తిగారి యెదుట మే 30 న దాఖలుచేసిన ఫిర్యాదు విచారించి సదరు మేజిస్ట్రేటు జులై 20న తీర్పు చెప్పి కొట్టివేశారు. ముద్దాయిలు శివన్నను గ్రామచావడికి బలవంతంగా తీసుకుపోయి కఱ్ఱలతోను రాళ్ళతోను కొట్టి చంపినారని ఫిర్యాదులో ఆరోపించారు.

మేజిస్ట్రేటు ఫిర్యాదును కొట్టివేస్తూ తీర్పులో ఇలాచెప్పారు. కురవ శివన్న కాడి; అతడంటే క్రోధంగలవారు ముద్దాయీలు. గాక యింకొకలరు. ఎవరో ఇతనిని తుదముట్టించినారు. కాని నేరారోపణకు సాక్ష్యములేదు. పోలీసులుకూడ విచారించి 9 మందిని అరెస్టుచేసి సాక్ష్యంలేనందున 15 రోజులతర్వాత విడిచివేశారు. ఫిర్యాదియు, అతనితండ్రియు, సోదరియు చిలకపలుకులుగా శివన్న పోయినాడని చెప్పుటతప్ప ఎవరూ స్వతహాగా వచ్చి సాక్ష్యం యివ్వలేదు. నేరం రహస్య ప్రదేశంలో గాక బహిరంగంగా గ్రామమధ్యను జరిగినపుడు యీ ముగ్గురు తప్ప మరెవరు సాక్ష్యం చెప్పుటకు ముందుకురాలేదు కనుక కేసు కొట్టివేయడమైనది.

1300 పశువుల రవాణా

జరిమానా రు 700 లు

నెల్లూరు జులై 25: ఈ జిల్లానుంచి లైసెన్సులేకుండా 1300 పశువులు రవాణా పోతుండగా నెల్లూరు తహశీల్దారు రవాణాచేస్తున్నవారిని పట్టుకొని చార్జిపెట్టినాడు. జిల్లామేజిస్ట్రేటు కేసు విచారించి లైవ్‌స్టాక్ మూవింగ్ ఆర్డినెన్స్ ప్రకారం రు 700 లు జరిమానా విధించారు.

మైసూరి ఎడ్ల దిగుమతి

బళ్లారి, జులై 25: డా॥ నాగనగౌడ్ గారి అధ్యక్షతన నిన్న బళ్ళారి జిల్లా బోర్డు సమావేశము జరిగినపుడు దేశీయ రాష్ట్ర వైద్య సహకార సంఘమునకు డా॥ ప్రహ్లాదాచారిగారిని ప్రతినిధిగా నియమించారు. రామదుర్గంలో స్థానికులు చందాలు వేసుకొని కట్టిన శాలలో బోర్డు వారు స్కూలుంటుటకు అంగీకరించారు.

కాటకపు దినాలలో రైతులు పశువులను హెచ్చుధరలకు అమ్ముకొన్నందువనే వ్యవసాయపు పనులకు చాలినన్ని ఎడ్లు లేకుండా ఉన్నదనియు, అంతేకాని పశువులను సంహరించుట హేతువు కాదనియు త్వరలోనే మైసూరు నుంచి ఎడ్లు దిగుమతి కాగా లోటు తొలగిపోగలదని మదరాసు ప్రభుత్వంవారు పంపిన మెమొరాండమును చదివి వినిపించారు.

మదరాసుపశువులను పంపివేయుట

మద్రాసు, జులై 29:

మదరాసునుండి పశువులను బయటకు పంపివేయు స్కీముగూర్చి ప్రత్యేకోద్యోగి నివేదికపై కమిషనరు శిఫార్సులతో గూడ కార్పొరేషను కౌన్సిలుకి పంపిరి. నగరంలోనున్న పాడియావు లన్నింటిని బయటకు పంపుటకు వానికి అచట వసతు లేర్పరుచుటకు రూ 1 3/4 కోట్లు ఖర్చవును. ముందుగ ట్రిప్లికేను, జార్జిటౌనులోని పశువులు మాత్రం పంపివేయబడును. ఈ పనికి రూ 45 లక్షలు ఖర్చగును. స్కీము మంతా అమలు జరుపుటకు 2 సం॥లు పట్టును. నగరం నలుపలకు పంపివేయబడు పశువులను పీలయినంత చేరువగా నుంచాలనియు, వానికితగిన వసతులేర్పరచాలనియు అందుకు స్థలము పచ్చిక సదుపాయాలు ప్రభుత్వంవారు చేయాలనియు స్కీములో సూచింపబడెను.

నగరంలో వెంటనే వ్యాపారస్తుల పశువులకు సాధారణ రూ 10, స్వంతంగా పాలుపశోగించుకొనేవారి పశువులకు రూ 5 వసూలైనవెన్న రుసుము వసూలు చేయాలి.

ఇంట్లోఎరుట పశువులపాలు పిండుట నిషేధించి ప్రత్యేక స్థలములందే పిండునట్టి యేర్పాటు చేయవలెనని సూచింపబడెను.

ఉద్యోగుల మార్పులు

రావు బహదూర్ వి. వి. రామనాథయ్యరు గారు వ్యవసాయశాఖ డిప్టీ డైరెక్టరు ఆగస్టు 1 నుండి ఒక నెల సెలవొసంగబడిరి.

యస్. యం. హామిల్టనుగారు ఎక్సైజు కమిషనరుగ రెవిన్యూ బోర్డునందు అబ్దుల్ కరీంగారి స్థానే నియమింపబడిరి.

అబ్దుల్ కరీంగారు వాణిజ్య అసిస్టెంటు కమిషనరుగ నియమింపబడిరి.

ఎ. సూర్యనారాయణరావుగారు, డిప్టీ కలెక్టరు యింకో 6 వారాల సెలవొసంగబడిరి.

'బెజవాడ ఉపన్యాసం'

పట్టాభిగారి వ్యాఖ్యానం

మచిలీపట్నం, జులై 26: దేశంలోని రాజకీయ ప్రతిష్టంభనమును పరిష్కరించుటకై వైస్రాయి మరొకక్రొత్త ప్రయత్నం చేయనున్నాడని గాంధీ మహాత్ముడును, ఇతర కాంగ్రెసు నాయకులున్నూ నిరీక్షిస్తున్నారు. ఇట్టి పరిస్థితిలో ఆంధ్రా కాంగ్రెసు సర్కుల్యలరునుగూర్చి బెజవాడ సభలో డా. పట్టాభిగారు ప్రసంగించుటవల్ల ప్రజల మనస్సును కలవర పరచునగనుక అట్టి ప్రకటన చేయుట సమయోచితమేనాయని యునైటెడ్ ప్రెస్ ప్రతినిధి డా. పట్టాభిగారిని మచిలీపట్నంలో కలిసికొని ప్రశ్నింపగా డా॥ పట్టాభిగారు యిలా అన్నారు.

బెజవాడలో ఖద్దరు ప్రదర్శన ప్రారంభోత్సవ సందర్భములో నేను ఉపన్యసించాను. ఖద్దరును గూర్చియు, గృహపరిశ్రమలను గూర్చియు మాత్రమే మాటలాడవలెనని అనుకొన్నాను. కాని, యీ ఆంధ్రా సర్కుల్యలరును గూర్చియు, సిమ్లాసభను గూర్చియు మాటలాడవలసినదనియు సభాధ్యక్షుడు నేను ఉపన్యాసం ఆరంభించుటకు పూర్వమే నన్ను కోరియుండిరి. ఆ విషయముల గూర్చి నేను మాట్లాడకపోవడం వల్ల నా ధర్మమును నేను నెరవేర్చనివాడనవుతానని నేను అనుకొన్నాను. గాంధీమహాత్ముడు ఇప్పుడు సాగించుచున్న రాయబారములకు నేను పల్కిన విషయములేవియు ప్రతిబంధకములు కావు. ఈ విషయంలో ఆయన బాధ్యత ఏమీలేదని నేనే స్పష్టీకరించాను కనుక అందుమూలంగా ఆయన సాగించే రాయబారాలు ఇంకా బాగా సాగుతాయిగాని చెడవు.)

బెజవాడ బందోబస్తు

బెజవాడ, జులై 24: పోలీసుశాఖవారు బెజవాడ పట్నమును సిటీరూల్సు ప్రకారము పాలిస్తున్నారు. ఇంతవరకు ఉన్న సోలీసుస్టేషనులు ఇకనుంచి లా అండ్ ఆర్డరు మాత్రం కనిపెడుతూ ఉంటారు. ఇపుడు ప్రత్యేకంగా ఏర్పాటైన క్రైమ్ బ్రాంచివారు ఆస్తిసేరములు విచారిస్తారు.

ఈ మధ్య కొందరు జట్టుగా బయలుదేరి చాలాచోట్ల దొంగతనాలు చేస్తున్నారు. వారిని పట్టుకొనే ప్రయత్నంలో చాలకేసుల చోరీ ఆస్తి కొన్నిచోట్ల పోలీసువారికి చిక్కినది. ఉప్పలూరి రాజగోపాలరావు, యీ సుబ్బారావు, గుంటూరి వీరరాఘవులు, సనవాల బుచ్చియ్య, కొమ్మూరి వరహాలు. జొన్నలగడ్డ రేణుక అనే ఆమెను మొత్తం ఆరుగురిని పోలీసువారు అరెస్టుచేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

బస్ స్టాండు

స్వర్ణోత్సవసంఘ యాజమాన్యాన ఏ. పి. పాత్రోగారి అధ్యక్షతన సూపరింటెండింగ ఎంజినీరు యన్. బి. జోసఫ్‌గారు జోసఫ్ బస్‌స్టాండు శంకుస్థాపన 28 న చేశారు. జిల్లాకలెక్టరు సయ్యద్ అబ్దుల్ కాదిర్‌సాహెబుగారును, తనితరులు పలువురును యీ సందర్భమున హాజరైనారు. యం. యస్. శర్మగారి వందనవాచకంతో సభ ముగిసినది.

పానగల్లు పార్కు

కృష్ణానదీతీరాన స్నానఘట్టం సమీపాన విశాలావరణలో పానగల్లు పార్కు-శంకుస్థాపనము స్వర్ణోత్సవ సంఘ యాజమాన్యాన జిల్లాకలెక్టరు చేశాడు. ఏ. పి. పాత్రోగారు అధ్యక్షత వహించారు. జి. వి. సుబ్బారావు, చల్లపల్లి జమీందారు మున్నగువారు పలువురు హాజరైనారు. పాత్రోగారు, సూపరింటెండింగ ఎంజినీరు, జిల్లాకలెక్టరు, చల్లపల్లి జమీందారు నాలుగుమొక్కలు పాతారు. వి. సూర్యనారాయణరావుగారి వందనవాచకంతో సభ ముగిసింది.

ఆర్. హుస్సేనుగారు మదరాసు పోలీసు కమిషనరుగ నియమింపబడిరి.

రా. బ., సి. సత్యనారాయణ జిల్లాజడ్జిగారు ఆగస్టు 1 నుండి అక్టోబరు 31 వరకు సెలవొసంగబడిరి.

పి. నరసింహాచారిగారు మదరాసు ఏరియా రేషనింగ ఆఫీసరుగ స్టూవర్టుగారి స్థానే నియమింపబడిరి.

ఎన్. వి. ఫీలిప్సుగారు మదరాసు నగరం వంటకెరకు ఆఫీసరుగ నియమింపబడిరి.

డాక్టరు ఎం. గోపాలంగారు, జిల్లా హెల్త్ ఆఫీసరు లంజావూరునుండి శ్రీకాకుళం మార్చబడిరి.

యస్. సి. గోపాలనాయుడుగారు శ్రీకాకుళం నుండి గుంగథ్ర ప్రాజక్టు మలేరియా ఉద్యోగిగ మార్చబడిరి.

డి. నరసింహశాస్త్రిగారు, అనంతపురంజిల్లా విద్యాశాఖాధికారి 2 నెలలు సెలవొసంగబడిరి.

1200 బస్తాల చక్కెర

మదరాసు నగరంలో చక్కెర గిరాకీ తగ్గించుటకు జూలయిలో విక్రయించుటకు బిల్లర విక్రేతలకు, 1200 బస్తాల చక్కెర సంక్షర 24 వ తేదీన విడుదల చేసెను.

ఉత్తర విశాఖలో వైద్యసేవ

ఆంధ్రశాఖా కార్యదర్శి విజ్ఞాపన

విశాఖపట్నం, జులై 23: ఇండియన్ మెడికల్ ఎసోసియేషన్‌వారు ఉత్తర విశాఖలో నిర్వహిస్తున్న నాలుగు వైద్య చికిత్సా కేంద్రములను అక్కడ వైద్యావసరమును బట్టి యాసారి మలేరియా తగ్గిపోయేవరకును అనగా 1946 ఏప్రిల్ వరకును నిర్వహించడానికి సదరు ఎసోసియేషన్ - ఉత్తరవిశాఖ వైద్య చికిత్సా సంఘమువారు నిన్నను డాక్టరు పాలకోడేటి నరుమూర్తిగారి అధ్యక్షతన సమావేశమై తీర్మానించినారు.

ఎసోసియేషన్ ఆంధ్రశాఖా కార్యదర్శితో ఆంధ్రపత్రిక విలేఖరి ముచ్చటించగా సర్కారువారి రిచ్చినదికాక లోకులు నుంచి రు. 10700 లు విరాళాలు వసూలైనవని చెప్పారు. 1946 ఏప్రిల్ వరకు మరి రు 21000 లు అవసరము. వైద్యులు, ప్రజలు ఇంతవరకు చేసిన సాయానికి కృతజ్ఞత తెలుపుతూ డిసెంబరు మాసం వచ్చేసరికి ఫదివేలరూపాయలైనా పోగు కావాలన్నారు.

ఆంధ్ర మెడికల్ కాలేజిలో జరిగిన జిల్లా శాఖా సభలో డాక్టరు నరుమూర్తిగారు విరాళాలకోసం విన్నపం చేయగా అక్కడనే రు 70 లు వసూలైనవి. ఇంకా యిస్తామని వాగ్దానాలు లభించినవి.

ఇం. మె. ఎసోసియేషన్ రాష్ట్రశాఖ కౌన్సిల్ సమావేశంలో ఆలిండియా మెడికల్ కాన్ఫరెన్సుకు టి. యస్. శాస్త్రిగారిని అధ్యక్షుడవికిని, డాక్టరు నరుమూర్తి, డాక్టరు వి. గోవిందనాయరు గార్లను ఉపాధ్యక్షు పదవికిని నామినేట్ చేశారు.

రు 5-0-9 వాడుకున్నాడని

ఆరునెలల కఠినశిక్ష

గుంటూరు, జులై 27: రు 5-0-9 మింజుమలె నమ్మక ద్రోహపు నేరానికి ఐ. పి. సి. 409 సెక్షను ప్రకారం ముద్దాయిగా చార్జికాబడిన ఎనమదల గ్రామ మునసబు దండమూడి శ్రీహరిరావుగారికి గుంటూరు ఎస్టేంట్ సెషన్స్‌జడ్జి ఆలీ రజా సాహెబ్ బహదూరుగారు ఆరు నెలల కఠినశిక్ష విధించారు.

85, 636 పట్టాల బాపతు 1352 ఫసలీ భూమిశిస్తు క్రింద డి. రత్తమ్మ అనే ఆమెకుగాను ఎనమదల గ్రామమునసబు దండమూడి శ్రీ హరిరావుకు చెల్లించిన రు 5-0-9 లు మునసబు శ్రీ హరిరావు అన్యాయముగా వాడుకున్నాడని గుంటూరు ఎడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు ఎదుట సదరు వెంకటప్పయ్య ఫిర్యాదు దాఖలు చేసినాడు. ఈ నేరం కప్పిపుచ్చేనిమిత్తము పబ్లిక్ రికార్డులలో తప్పుగు వ్రాతలు వ్రాసి దిరాలెక్కలు తప్పుగా చేసినాడన్నీ మరొక ఫిర్యాదు దాఖలు చేసినాడు. (ఇది వేరే విచారించవలసును.)

ప్రాసిక్యూషన్ తరఫున 8 సరును, ముద్దాయి తరఫున 2 రును సాక్షులు విచారించబడినారు. ముద్దాయి తానే నేరమూ చేయలేదన్నాడు. ముద్దాయి నిర్దోషి అనిఎసెసర్లు నలుగురు చెప్పినారు. జడ్జి తద్భిన్నముగా భావించి పైన తెలిపినట్లు శిక్షించినాడు.

ప్రాసిక్యూషన్ తరఫున ఎడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు వి. సూర్యనారాయణగారును, ముద్దాయి తరఫున డి. ఎల్. నారాయణ, బి. సత్యనారాయణ గార్లును వాదించారు.

హెచ్చుబేరానికి శిక్ష

విజయనగరం, జులై 26. బూట్ పాలిష్ డబ్బాలు పరారు ధరకు అర్థణా ప్రియంగా అమ్మినందుకున్ను, అమ్మకపు బిరాలు సరిగా వ్రాయనందుకున్న విజయనగరం సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు డి. బసవరాజుగారు మాడర్న్ స్టోర్స్ ప్రొప్రైటరు జి. వి. శేషయ్యశెట్టిగారికి రెండు నెలలు కఠినశిక్షయు, నూరు రూపాయలు జరిమానాయు విధించారు.

కృష్ణరాయభవన నిధి సంఘము

ముట్నూరి కృష్ణరాయ స్మారక భవన నిధికి కోనాల వేమనరెడ్డిగారును, అయ్యంకి వేంకటరమణయ్యగారును, రెండు రు 116 లు ఇచ్చారు. కుమార మిత్ర సంపాదకుడు డాక్టరు ప్రకాశచంద్ర శతపథిగారు తమ పత్రిక తరఫున రు 116 లు మనూలుచేసి యిస్తామన్నారని నిధి సంఘసహాయకార్యదర్శి సత్యనారాయణాచార్యగారు తెలుపుతున్నారు. నిధి సంఘము జులై 15 న బెజవాడలో కె. వి. రెడ్డిగారి అధ్యక్షతన సమావేశమైనది. రు 116 లుకు తగ్గకుండా ఆంధ్రపత్రికలన్నియూ ఒకొక్కటి పత్రిక తరఫున వసూలుచేసి యివ్వవలెనని కోరినారు. స్మారక భవనానికి స్థలం మాని కట్టించుటకు కే. వేంకటరెడ్డిగారిని, అయ్యంకి వేంకటరమణయ్యగారిని రు కుచాడ వేంకటనరసింహంగారిని ఉపసంఘంగా నియమించారు.

మాతృత్వమే స్త్రీ పరాకాష్ఠ

రాజగోపాలాచార్యుల ఉపన్యాసాంశము

"మత వివక్షత-కులవివక్షత లేకుండా యువతీ యువకులు వివాహము చేసుకొనే బందుకు బందోబస్తు అయిన ఉద్యమము బయలు దేరవలెనని నేను ఆశపడుతున్నాను" అని శ్రీమాన్ రాజగోపాలాచార్యులు బొంబాయిలో శ్రీమతి నాదీబాయి దామోదర్ తాకర్సే ఇండియన్ వుమన్స్ యూనివర్సిటి కాన్వొకేషను ఉపన్యాసము చేస్తూ చెప్పినారు.

ఆ ఉపన్యాస సారాంశము.

"సమాంతర్ భోజనాలవల్లనూ కలిసిమెలిసి పని చేయడమువల్లనూ కులము పోదు. కులాంతర వివాహాలవల్లనే కులము నిర్మూలనము అవుతుంది. మన"లా"ఉదారముగా లేదు. కొన్ని సందర్భాలలో కులాంతర వివాహాలను నిషేధిస్తూ ఉంది. కొన్ని కులాలవారు ఆందోళనముచేసి ఉన్న అడ్డంకులను తొలగద్రోయడానికి పీలులేకుండా చేసివేసినారు. వారి ఉద్దేశములు ఏమైనప్పటికిన్నీ పురోగమనానికి ఆనిషేధాలు అంతరాయాలుగానే ఉన్నవి. ఏది ఏమయినప్పటికిన్నీ ఒక సంవత్సరముపాటు స్త్రీ-పురుషులు కలిసిమెలిసి నివసించినప్పుడు వారుభయులున్నూ భార్యాభర్తలు కావలచుకొంటే నైతికముగా కానీ లా ప్రకారము కానీ ఏ అభ్యంతరమున్నూ ఉండరాదు. వారు న్యాయసమ్మతముగా వివాహము చేసుకొన్నట్లే భావించడానికి వారి వివాహము రిజిష్టరు చేయించుకొనే సదుపాయము ఉండవలెను. ఆవిధముగా అయ్యేట్లయితే ఆ స్త్రీపురుషుల సంతానానికి లాప్రకారం ఏ విధమయిన చిక్కులున్నూ ఉండవు. అంతేకాదు. వారు ఫలానావారి సంతానము అనిన్నీ నిర్భయముగా చెప్పుకో వచ్చును. ఇండియాలో సివిల్ వివాహ శాసనములో కొన్ని ప్రతిబంధకాలు ఉన్నవి. ఏ మతము వారయినా ఏ కులము వారయినా స్త్రీ పురుషులు తమ నైవాహిక సంబంధాన్ని నట్టబద్ధము చేసుకోడానికి 'లా' ఉండవలెను.

విద్యవల్ల విశాలదృష్టి వస్తుంది. విశాల భావాలు ఏర్పడుతవి. బాధపడ్డతిని గురించి కూడా విచక్షణ ఏర్పడుతుంది. అందువల్ల విద్యావతులయిన యువతులకు కులాంతర వివాహము చాలా ముఖ్యమయిన సమస్య అయిపోయింది.

యువతులకు ప్రత్యేకము యూనివర్సిటీలు ఉండడము నుంచి యువతులను యువకులకు దూరము చేయడము మాత్రమే కాదు. ప్రత్యేకమయిన విద్య ఆ యువతులకు చెప్పడము కోసమున్నూ అవసరములుగా వున్నవి.

అపారమయిన అనుభవమువల్లనూ-పరిశీలనమువల్లనూ - విశేషమయిన ఆలోచనవల్లనూ జివితము మాతృత్వములో పరిపాకము అవుతున్నదని విశ్వసిస్తున్నాను. ఏ వృత్తిలోనూ ఏ యితర మహాత్కార్యములోనూ స్త్రీ మాతృమూర్తి అయినప్పుడు అనుభవించే ఆనందాన్ని అనుభవించదు. అది వైపరీత్యము. పిల్లలను కని ఆ పిల్లలను పెంచి ఆ పిల్లలలో సంఘములోనూ లోకములోనూ లోకోత్తరులుగా చేయడమే స్త్రీకి మహదానందము. అందువల్ల ప్రతి యువతీ పెండ్లిచేసుకోవలెననే నా అభిప్రాయము. సంసార సుఖముతో నిమిత్తము లేకుండా లోకోపకారము చేయడమే పరమలక్ష్యముగా భావిస్తేనే తప్ప లేకపోతే ప్రతి యువతియున్నూ వివాహము చేసుకొనవలసిందే.

సాంసారిక సుఖము భర్తను ఎన్నుకోడములో నెలేదు. సమస్త సుఖ దుఃఖాలకూ సరిసమానముగా పంచుకొని అనుభవిస్తూ నిత్య జీవనము అన్యోన్యమూ ఆరుచులుగా ఉండవలెనే సంసార సుఖము అంతా ఉంది. వివాహము అంటే ఒకరికి దాస్యము కాదు భార్యాభర్తలు అంటే సమానులు. ఒకరి నొకరు గౌరవించవలెను. ఒకరి అభిప్రాయములను ఒకరు మన్నించవలెను. ఇద్దరు ఏకముగా ఉండడమే అనిర్వచనీయ ప్రేమ. ఆప్రేమ అనేది మనుష్య కాలములో చదివే అదృష్టమో యూనివర్సిటీ కమో వంటిదికాదు. తెలివి తేటలున్న వారికే జీవితములో అది లభిస్తుంది. పరస్పరమూ గమనిస్తూ గౌరవిస్తూ-మన్నిస్తూ స్నేహితులుగా ఉండడమంటిదే ప్రేమ. అయితే అది స్త్రీ పురుషుల విషయములో నయితే మరి బలవత్తరముగా ఉంటుంది.

స్వర్ణోత్సవ స్తంభము

బెజవాడలో స్వర్ణోత్సవ స్తంభమును వెల్లడిచేస్తూ యీ ఉత్సవాలు చేసిన పురసంఘమువారిని అయ్యదేవర కాళేశ్వరరావుగారు అభినందించారు.

మార్షల్ పెటా కేసు విచారణ

యం. క్లెమెంకో సాక్ష్యం

ప్యారిస్, జులై 28: నెరకటి ప్రపంచసంగ్రామం తరువాత వర్సెయిల్సు సంధికి కారకులైనవారిలో నొకరైన క్లెమెంకో కుమారుడు యం. క్లెమెంకో యీహత్య మార్షల్ పెటాకేసులో యీలా సాక్ష్యం యిచ్చాడు.

"పెటాను మార్షల్ చేసింది నాతాన్న. అతడే యిప్పుడు ఉంటే అలాచేసినందుకు అయన తప్పక విచారం పడేవాడే. మ్యునిచ్ సమాధానం రోజులనుండియే యీ 89 యేండ్ల మార్షల్ విషయంలో నాకు విశ్వాసం లేకుండెను. నాజీలబద్ధ శత్రువులైన మాజీప్రధాని యం. పాల్ రేనోను దేశీయాంగమంత్రి యం. జాక్వెస్ హూంజెల్‌ను మార్షల్ పెటా జర్మనులకు వశపరచాడు.

పెటాప్రభుత్వమంత్రు లెవరూ కూడా నాతండ్రినామమును ఉపయోగించరాదని నేను మార్షల్ పెటాకు 1940 సంవత్సరంలో వ్రాశాను." అని ఆయన సాక్ష్యంలో అన్నాడు.

తరువాత ఫ్రెంచియుద్ధవిరామ కమిషను అధ్యక్షుడు జనరల్ పి. డాయన్ యిలావాఙ్మూలం యిచ్చాడు. లవాల్ శుద్ధ అపస్మారకమైన మనషి. లవాల్ పదవినుండి తొలగిన తరువాత ఫ్రాన్సు జర్మనీతో సహకారభావంతో మెలగగలదని పెటా హిట్లరుకు వ్రాశాడు. సైరెనైకాలో రోమెల్ సేనలు విజృంభణ సాగించినపుడు ట్యునీషియా ఆల్జీరియాలందలి ఫ్రెంచి ఫిరంగులను మందు సామగ్రిని ట్రిపోలీటేనియాకు పంపాలని రోమెల్ సేనాని విషీ ప్రభుత్వాన్ని కోరాడు. తదనుసర్యాంగా విషీ ప్రభుత్వం ఉత్తరవు జారీచేయగా జనరలు వేగాండు, ఆయన ఉద్యోగులు అందుకు యిష్టపడకుండా ఏదో విధంగా ఆలస్యంచేసి జర్మనులకు ప్రయోజనంలేని సమయంచూచి ఒక లారీసామగ్రిని అందజేశారు. జర్మనులకు తోడ్పడే విధానం ఫ్రాన్సుకు ఎన్నటికీ మంచికాదనీ మిత్రదేశాల ఆదరాభిమానములను పొందుటకు యత్నించడమే శ్రేయస్కరమనీ నేను విషీప్రభుత్వానికి విన్నవించాను. కాని మార్షల్ పెటా పెడత్రోవే పట్టాడు.

తరువాత కేసు విచారణ సోమవారం నాటికి వాయిదా వేయబడెను.

(రాయిటర్)

బర్మాలో జపాన్ సేనల పరాజయం

శత్రువుకు అపారనష్టం

క్యాండి, జులై 28: శత్రుబలాలు పిగూయోమాస్ ప్రాంతాననుండి పలాయనం చిత్తగించుటానికి యత్నించినప్పటినుంచి శత్రుసైనికులు 4000 మందికి పైగాహతులైనట్లును 525 నుంచి హైదీలైనట్లును యిప్పుడు లెక్కతేలినదని నేటి ఆగ్నేయ ఆసియాయుద్ధ కార్యాలయ ప్రకటన తెలుపుచున్నది.

మాండలే రంగూనురోడు సిట్టాంగ్‌నది మధ్యప్రదేశంలో శత్రుబలాలను నిశ్శేషమొనర్చుటకు పహారావర్యలు చురుకుగా సాగుచున్నవి. సిట్టాంగ్ తూర్పుతీరానికి తప్పించుకో పోగల్గిన కొందరు శత్రుసైనికులను మన గూర్ఖాదళాలవారు పొంచియుండి చంపుతున్నారు. పెన్వెగన్‌కు 9 మైళ్లు దక్షిణంలో రంగూనురోడ్డును దాటిన 250 మంది శత్రుసైనికులమీద ఫిరంగులు ప్రేల్చబడినవి. వారు దెబ్బలు తప్పించుకోటానికి రెండుగ్రామాలలో తలదాచుకున్నారు. అక్కడ సయితం మన వారు వారిపై గుండ్లను కాల్చారు. సిగూకు 29 మైళ్లు యీశాన్యంలో మీట్‌క్యో ప్రాంతమున మనపహారాదళాలకు శత్రు ప్రతిఘటన కొంత యుండెను.

మిత్రసేనానాలు నిన్నటిరోజున బాంగ్‌కాక్ రంగపూరు రైలుమార్గమును బాంబు చేశాయి. మూడువందలేనలు సాగైనదని వార్తలు తెలుస్తున్నవి.

'అనుకొన్నదానికంటె అనుకూలంగా పరిణమించింది

పిగూయోమాస్ ప్రాంతంనుంచి పలాయనం చిత్తగింప యత్నించిన అసంఖ్యాకమైన శత్రుసైనికులను చాతమార్చిన యుద్ధం అనుకొన్నదానికంటె అనుకూలంగా పరిణమించినది 12 వ సైన్యం అధిపతియైన లెఫ్టినెంట్ జనరల్ సర్ మాంటాగ్యూస్టాప్ ఫోర్డు గారు చెప్పారని ఏ. పి. సి. యుద్ధలేఖరి వ్రాస్తున్నాడు.

ఈ విధంగా పలాయనం చిత్తగింప యత్నించిన మొత్తంమీద 12000 శత్రుసైనికులలో 5500 పైగా హతులైనారనీ 550 మంది హైదీలైనారనీ సుమారు 4000 మంది సిట్టాంగ్ నదిదాటి తూర్పుగా కొండలలో తలదాచుకొనుచున్నారని ఆయన చెప్పెను. అ. ప్రె.

కాశ్మీరులో ఆజాదు నెహ్రూలకు సన్మానము

శ్రీనగరు, జులై 29: కాంగ్రెసు ప్రెసిడెంటగు మౌలానా అబుల్‌కలాం ఆజాద్ కున్నూ, పండిత జవహరిలాలు నెహ్రూగారికిన్ని ఆగస్టు 1 తేదీని శ్రీనగరులో గొప్ప సన్మానమొసంగబడును. అందుకు శ్రీనగరులో అఖండవైభవంగా సన్నాహములు జరుగుచున్నవి.

శ్రీనగరులో నెహ్రూగారు పండిత బ్రిజలాలు నెహ్రూగారియింట బసచేస్తారు. ఆగస్టు 4 తేదీని సోపోరీలో జరిగెడి సేవనలు కాన్ఫరెన్సుకు ఆజాదుగారితో సహా నెహ్రూగార

ప్లాంటర్స్‌వారి నీలగిరి టీ



ప్లాంటర్స్ కంపెనీవారి కాంగో, ఫామిలీ మిక్చర్ ప్రాండుల టీలు ప్రసిద్ధిచెందినవి: రుచికరమైనవి; మనస్సుకు ఉల్లాసం కలిగించునట్టివి. ఇవి అనాటికానాడు యెక్కువ ప్రచారమవుతున్నవి: ఉత్తమరకమైనది, అదే సమయంలో చవకగా లభించునట్టిదీ అయిన టీ కావాలంటే యీ రెండింటినీ మించినవి లభించవు—ఎందుచేతననగా. ఇవి నిత్యకృత్యంతో వాడుకోడానికి వీలయిన టీలు. ఈ వేళనే ఈ టీలు వాడుట ప్రారంభించండి.

ప్లాంటర్స్ కంపెనీ లిమిటెడ్
కూనూరు, నీలగిరి. ద. ఇండియా PK-15-TG

బట్టలను గురించి కొనే సంగతులు

తక్కువ రకాలే
కాని-ఎక్కువ
బట్టలు

భారత దేశంయొక్క బట్ట, నూలు సరఫరాలు అభివృద్ధి చేయడానికి, ప్రభుత్వంవారి కోర్కెపై కాటన్ టెక్స్టైల్స్ పరిశ్రమలవారు తాము తయారుచేసే బట్ట, నూలు, రకాలు తక్కువ చేయడానికి అంగీకరించారు.

ఈ విధమైన ఏర్పాటువలన ఇదివరకు కంటె సాలుకి 400 మిలియన్ల గజాలు ఎక్కువగా బట్ట తయారవుతుంది. ఇకముందు మిల్లు తయారుచేసే బట్టలలో 100కి 90 పాళ్ల ఈ క్రింది రకాలు వుంటాయి:

ధోతీలు	లాంగ్‌క్లాత్
షీటింగ్స్	దుప్పట్లు
షర్టింగ్‌లు	వోయిల్స్
మల్‌లు	డ్రిల్స్
ట్విల్‌లు	టస్సార్స్
కోటింగ్స్	టవెల్స్

డిఫెన్స్ సర్వీసెస్‌వారి అవసరాలు తగ్గడంవల్లా, పొగ్గు సరఫరాలు అభివృద్ధి పొందడంవల్లా ఇప్పుడు మీకు అందుబాటులో వున్న బట్టతోపాటు ఇంకా అనేక వందల మిలియన్ల గజాల గుడ్డ దొరుకుతుంది.

మీ ప్రస్తుత అవసరాలకి కావలసినంత మాత్రమే కొని మీ తోడి వారికి సహాయం చెయ్యండి. ఇప్పుడు బట్ట నెలనెలా ఎక్కువ తయారవుతుంది.

సంగతులు తెలుసుకోండి—

కొనడానికి తొందరపడకండి

డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంపర్టీస్ & సివిల్ సప్లయిస్, న్యూఢిల్లీ ప్రచురింపబడింది.

AAA 346

ఒరిస్సా ఆంధ్రులకు ఒక్కటే తరణోపాయము

జయపురాంధ్ర మహాజనసభ తీర్మానములు

కోరాపుట్టి, పర్లాకిమిడి, బరంపురం మొదలైన ఆంధ్రప్రాంతములను చెన్నరాజధానిలో చేర్చవలెను

కోరాపుట్టి జిల్లా ఆంధ్రసంఘమువారు డాక్టరు డి. కామేశ్వరరావుగారి అధ్యక్షతన జయపురం జగన్మాత కళామందిరంలో 22 సాయంత్రం సభచేశారు. అల్పవర్గాల వారు 500 పైచిలుకు సభకు వచ్చారు.

సంచార ప్రచారముచేస్తూ జయపురం వచ్చిన ఒరిస్సా అఖిలాంధ్రసంఘ కార్యదర్శి సి. వామనమూర్తిగారు ఒరిస్సాలో ఆంధ్రులకు కలుగుచున్న నానా కష్టాలు వివరించి చెప్పారు. కామిషైలు కమిటీవారి పాడు శిఫారసులను గురించి ఉపన్యసించారు. చదువులు తెలుగులోనే నెప్పవలెనని, ఉత్కళ విద్యాలయంలో తెలుగుకు గణ్యత కలిగించవలెననిన్నీ రెబుకూ ఒరిస్సాలోని పదిలక్షల ఆంధ్రులును సంఘటనపడి సర్కారువారికి ఐక్యకంఠంతో తమ కోర్కెలు తెలుపుకోవలెనని హెచ్చరించినారు.

ఒరిస్సా అఖిలాంధ్ర సంఘమును బలపరచవలసిన అవసరం బోధిస్తూ గంజాం కోరాపుట్టి ఆంధ్రమహామండలి సంఘటికుడు యస్. వేంకటేశ్వర్లుగారు ప్రతి ఆంధ్రుడూ ఆంధ్రసంఘాలలో సభ్యుడుగా జేరవలెనని విన్నవించారు.

జిల్లాలోని ఆంధ్రబాలబాలికలకు వెంటనే ప్రాథమిక పాఠశాలలు పెట్టవలసిన అగత్యం కలదని వి. రామారావుగారు ఉపన్యసిస్తూ స్వభాషలో చదువునేర్చుకునే వీలులేక విద్యార్థులును, ఓఢ్రపరీక్ష యివ్వవలసిన ఉపాధ్యాయులును ఎలా బాధపడుచున్నది తెలిపారు.

ఒరిస్సా కామిషైలు కమిటీ శిఫారసులను గురించి పి. సుబ్బారావు, కె.యల్. యన్. శాస్త్రి మున్నగువారు ఉపన్యసించారు. కోరాపుట్టిజిల్లాలోని స్థానికసంస్థలకు అనధికార ఆంధ్రులను నామినేట్ చేయవలెనని టి. వి. వి. నరసింహంగారు సడ్కాణించారు.

మహమ్మదీయుల ఇబ్బందులను గురించి కె. యం. ఖాసింగారు తెలిపారు.

జయపురంలో ఆంధ్రమహాసభ ఏర్పాటుచేయవలెనని యం. ధర్మారావు, యు. యన్. మూర్తిగారలు చెప్పినమీదట ఒక కార్యసంఘము అందునిమిత్తం ఏర్పాటైంది.

చివరకు సభాధ్యక్షుడు ముగిస్తూ అల్పవర్గాల హక్కులను నిలిపే విధాయకం మెజారిటీదన్నారు. దుడుమాస్కీము నెరవేర్చవలెనని రెబుకూ జయపురం మహారాజావారిపై కొందరు వేసిన నిందలను నిరసించినారు. సభవారు యీతీర్మానాలు చేసినతర్వాత వందన వాదకంతో సభ ముగిసింది.

తీర్మానములు

ఒరిస్సా కామిషైలు కమిటీ శిఫారసులను మిక్కిలి నిరసించారు. ఇలాటి శిఫారసులుచేసిన ఓఢ్రులు దయా ధర్మముగ ఒరిస్సాలోని అల్పవర్గాలవారి గతులు ఉండరాదని భావిస్తూ మైనారిటీలకు విరోధముగ వారు తలపెట్టిన ప్రయత్నములు వారించుటకు ఒకే మార్గము కలదనియు, ఆంధ్రులు బాహుళ్యంగ ఉన్న కోరాపుట్టి జిల్లా, పర్లాకిమిడి, బరంపురం ప్రాంతాల వంటివి తిరిగి చెన్నరాజధానిలో చేర్చివేయడమే ఇందుకు మార్గమనియు యీ సభవారు విశ్వసిస్తున్నారు.

ఉద్యోగాలకు ఆటంకము

ఒరిస్సారాష్ట్రంలో ఉంటూ ఉన్న ఓఢ్రేతరులు ఉద్యోగాలకై దరఖాస్తులు పెట్టకుండేటట్లు కామిషైలు సర్టిఫికెట్లు బాధలు చేయవలెననే నిబంధన లోకవ్యవహారానికి న్యాయశాసనానికి విరుద్ధం. కనుక, ఆక్షేపిస్తూ పదవ ఓఢ్రేతరులను రాష్ట్రవాసులుగానే పరిగణించవలెనని కోరినారు.

గవర్నరు పూచీ

అల్పవర్గాలవారిని రక్షించుటకు గవర్నరుకు ప్రత్యేక పూచీవిషయ మన్నమాట జ్ఞాపకంచేస్తూ మెజారిటీవారు చేసే అన్యాయపు ధార్ష్ట్యమునుండి కాపాడ గోరుచున్నారు.

ఉపేక్ష

సర్కారువారి ఉత్సవాటుల ఏర్పాట్లలో జయపురం ఆంధ్రులను విస్మరించేస్తున్నందుకు ఆక్షేపణ తెలుపుచున్నారు.

బాధలు

నివాసపత్రయం వాకబుచేయడములో ఓఢ్రేతరులను స్థానికాధికారులు బాధపెడుతున్నందుకు ఖండిస్తూ జిల్లాకలెక్టరు యీ విషయం విచారించి సద్గుణాటు చేయగోరుతున్నారు.

లోకల్ బోర్డులు

జిల్లా బోర్డు

జిల్లాబోర్డు తాలూకాబోర్డులలో ఆంధ్రులకు సంబంధించిన విషయాలుండును. గనుక అనధికారులను ఆంధ్రులను ఆయా బోర్డులలో సభ్యత్వములకు నామినేట్ చేయవలసినదని జిల్లాబోర్డు అధ్యక్షుని కోరినారు.

తెలుగుబడులు

ఈ జిల్లాలో ఆంధ్రులు ఓఢ్రులతోబాటు సరి సమానంగా ఉన్నప్పటికీ తెలుగు పిల్లలకు పాఠశాలలు పెట్టించవలెనని ఎన్నిసార్లుచెప్పుకున్నప్పటికీ అలాటి సౌకర్యం ఇంకా కలుగలేదని కలెక్టరుకు విన్నవిస్తూ ఇకనైనా తెలుగు ఎలిమెంటరీ స్కూళ్లు మంజూరు చేయించ గోరుతున్నారు.

దుడుమాస్కీము

జారుచేస్తే ఒరిస్సా ఆర్థికపారిశ్రామికాభివృద్ధికి ఆటంకమౌను గనుక మద్రాసు ప్రభుత్వంతో కలిసి ఒరిస్సాప్రభుత్వము వారు దుడుమాస్కీము కొనసాగించవలెను.

ఓఢ్ర పత్రికలు మొదలైనవి అనేకము జయపురం మహారాజావారిని దివాణమును చాలా హీనముగా దూషిస్తున్నందుకు సభవారు గర్హించినారు.

సెనేటు తీర్మానం

ఉత్కళ విశ్వ విద్యాలయం సెనేట్ వారు ఎకడమిక్ కౌన్సిలును రద్దుచేయబూనినందుకు నిరసిస్తూ లింగరాజ పాణిగ్రాహిగారి తీర్మానము ఆశాస్త్రీయమని భావించి విద్యాలయం ఫాస్సిలరు సెనేట్ తీర్మానములను రద్దుచేయ గోరినారు.

మహాసభ

విద్యాది సంస్కారము, ఆర్థిక, వాణిజ్య రాజకీయ పారిశ్రామికాది అభివృద్ధి చున్నను సందర్భములలో ఒరిస్సా ఆంధ్రులు ఒకటిగా సంఘటన చేయుటకుగాను 1945 నవంబరులో జయపురంలో కోరాపుట్టి గంజాం జిల్లాల ఆంధ్రుల మహాజనసభ జరుప నిశ్చయిస్తూ డి. కామేశ్వరరావుగారు అధ్యక్షులుగా యీ 8 మందిని సభ్యులుగను కార్యసంఘమును ఎన్నుకున్నారు.

ఆర్. జగన్నాథరావు, యస్. వి. జగన్నాథయ్య, టి. వి. వి. నరసింహం, గంజి వంకటబలం, యం. ధర్మారావు, వి. రామారావు నాయుడు, జనాబ్ కె. యం. ఖాసిం సాహెబ్‌గారలను కార్యసంఘ సభ్యులుగ ఎన్నుకున్నారు.

కాంగ్రెస్ ప్రదర్శనము

బెజవాడనుంచి కాంగ్రెస్ ఖాదీగ్రామ పరిశ్రమల ప్రదర్శన ప్రచారణార్థకారిని మల్లెల శ్రీరామమూర్తిగారు యీ ప్రాంతాన్నారు.

కృష్ణా పుష్కరముల సందర్భమున ఏర్పాటైన కాంగ్రెస్ ఖాదీ గ్రామపరిశ్రమల ప్రదర్శనములో అఖిల భారత చరఖాసంఘం ఆంధ్రశాఖవారు పెట్టిన ఖాదీప్రదర్శనంలో టంగుటూరు ప్రకాశంగారు జులై 17 న కొత్త విధిప్రకారం ఓట్లదరు అమ్మకం ప్రారంభించారు.

అంతకుముందు అయ్యదేవర కాళేశ్వరరావుగారు స్వాగతమున్నారు. గొల్లపూడి సీతారామశాస్త్రిగారు పతాక ప్రతిష్ఠ చేశారు. జె. సి. కుమారప్పగారు సభాధ్యక్షత వహించారు.

18 ఉదయం జె. సి. కుమారప్పగారు ప్రదర్శనంలోని దుకాణములన్నీ పరిశీలనగా చూచారు. ఉప్పులూరి రామశాస్త్రిగారు వారి కన్నీ వివరంగా చెప్పారు.

18 సాయంత్రం అయ్యదేవర కాళేశ్వరరావుగారి అధ్యక్షతను నిర్మాణప్రబోధసభ జరిగింది. ఎన్నెని సుబ్రహ్మణ్యం, బెజవాడ గోపాలరెడ్డి, చాగర్లమూడి సూర్యనారాయణమ్మగార్లు ఉపన్యసించారు.

19 ఉదయం నిన్నటివంటి వచ్చిన డా॥ పట్టాభిగారు ప్రదర్శనం వీక్షించారు. సాయంత్రం బెజవాడ గోపాలరెడ్డిగారి అధ్యక్షతన సభ జరిగినది. డాక్టరు పట్టాభిగారు, అయ్యదేవర కాళేశ్వరరావుగారు, సూర్యదేవర రాజ్యలక్ష్మిగారు ఉపన్యసించారు.

21 సాయంత్రం గొట్టిపాటి బ్రహ్మయ్యగారి అధ్యక్షతన జరిగిన సభలో విశ్వనాథ సత్యనారాయణగారు, రాయప శ్రీరామమూర్తిగారు ఉపన్యసించారు.

22 తేదీ సాయంత్రం వల్లభనేని రామబ్రహ్మంచౌదరిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. సూర్యదేవర రాజ్యలక్ష్మి, వల్లభనేని సీతామహాలక్ష్మమ్మ, కొప్పర్లి గోపాలరావు, వి. యల్. సుందరరావు మున్నగువారు ఉపన్యసించారు.

23 న న. లక్ష్మయ్యగారి అధ్యక్షతను జరిగినసభలో అయ్యదేవర కాళేశ్వరరావు, వేటాపాలెం శింధూశాస్త్రి వేటాపాలెం సుబ్రహ్మణ్యం, అన్నే రాజ్యలక్ష్మి, సూరంపూడి శ్రీ పాలిరావుగార్లు మాట్లాడారు.

గాంధీజీకి జయంతి కానుక

కోటిగజాల నూలు

తిలకు నగర కాంగ్రెసు సమితి కార్యదర్శి మల్లెల శ్రీరామమూర్తిగారు బెజవాడ నుంచి ఇలా వ్రాస్తున్నారు:

గుజరాతి పంచాంగం ప్రకారము జులై 10 న, ఇంగ్లీషు తేక్కప్రకారం అక్టోబరు 2 న గాంధీజీకి 76-వ ఏడు ప్రవేశించును. అక్టోబరు 2 న గాంధీమహాత్ముడికు కోటి గజాల నూలు సమర్పించవలెనని కృష్ణా కాంగ్రెసు వారు లు నిశ్చయించుకొని జులై 20 నుంచి సూత్రయజ్ఞం చేస్తున్నారు. నిర్మాణదీక్షాపరులందరును యిప్పటినుంచి సూత్రయజ్ఞము చేయవలెనని కోరుచున్నాము. దక్షిణ భారత హిందీ ప్రచారసభ రజతోత్సవమునకు గాంధీజీ చన్నపట్నం పోవచ్చును. అలా వెళ్ళేపక్షంలో వారికి బెజవాడలో యీ నూలు సమర్పించ ప్రయత్నిస్తాము. వివరములు తెలుసుకొనదలచేవారు ఎర్నేని సుబ్రహ్మణ్యంగారికి గాంధి ఆశ్రమం, అంగలూరు పోస్టు చిరునామాకు వ్రాయవలెను.

ప్రకాశం నిధి సేకరణసభ

విశాఖజిల్లా పొంచూరు గ్రామంలో జులై 24 న వడగా వేంకటేశ్వర్లుగారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో జిల్లా కాంగ్రెసు ఎసెంబ్లీ కార్యదర్శి కె. ఎస్. తిలకగారు దేశరాజకీయస్థితినిగురించి ఉపన్యసించారు. త్రిపురాన హరిహరరావుగారు పైతాంగం స్థితినిగురించి మాట్లాడిన మీదట జిల్లా యువజన కాంగ్రెసు అధ్యక్షుడు త్రిపురాన రాఘవదాసుగారు ఉపన్యసిస్తూ టంగుటూరు ప్రకాశంపంతులు గారుచేసిన సేవలను వర్ణించి వారికి సమర్పించదలచిన నిధికి ప్రజలు విరాళము లీయవలెనని విన్నవించారు.

పట్టాభి, ప్రకాశంగార్లకు సన్మానము

కృష్ణాజిల్లా యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం బెజవాడలో పండితిరుపతయ్యగారి అధ్యక్షతను 24 న జరిగింది. యస్. వి. యస్. ప్రసాదరావు (అ. భా. సి. కాం. సహాయ కార్యదర్శి) రామకుమారవర్మ (రాష్ట్రీయ యు. కాం. కార్యదర్శి) మలిరెడ్డి శ్రీశైలంరెడ్డి, పునుకొల్లు వెంకట సీతారామాంజనేయులు, మాలెంపాటి వెంకటనరసయ్య, బండి తిరుపతయ్యగార్లను కాంగ్రెస్ ప్రచారానికై పెట్టే వారపత్రికకు విరాళాలను వసూలు చేయడానికి గాను నియమించారు. డా॥ పట్టాభి, టంగుటూరి ప్రకాశంగార్లను సన్మానించడానికీ, ఆగస్టు 9 న జిల్లా అంతటా వార్షికోత్సవ సభలు జరపడానికీ, జిల్లా యువజన కాంగ్రెసు మహాసభ జరపడానికీ తీర్మానించారు.

చీపురుపల్లి కాంగ్రెస్ ఎసెంబ్లీ

చీపురుపల్లి తాలూకా కాంగ్రెసు ఎసెంబ్లీ కార్యవర్గం జులై 25 న పొందూరు రమణరావు బంగళాలో జిల్లా కాంగ్రెసు యెసెంబ్లీ కార్యదర్శి కె. యస్. తిలక్‌గారి అధ్యక్షతన సమావేశమైనది. పోలుసు గ్రామంలో రాట్నపరిశ్రమ పెట్టి చుట్టుపట్ల గ్రామంలో ప్రచారముచేయు నిశ్చయించారు. తాలూకా కాంగ్రెస్ యు సెంబ్లీ కార్యాలయం ఆగస్టులోగా చీపురుపల్లిలో పెట్టి సంవత్సరాంతంలోగా స్థిరభవనం కట్టించను తీర్మానించినారు.

సన్మానం

శ్రీ పంగనామముల రామచంద్రరావు (కవి) గారిని సన్మానించుటకు గుంటూరులో సన్మానసంఘం ఏర్పాటు అయినది. కవిగారి, అముద్రిత గ్రంథాలను ముద్రించటానికీ రూపకాలను ప్రదర్శించుటానికీ కవితాగానాన్ని సభల్లో వినిపించుటానికీ సన్మానసంఘం నిశ్చయించినది.

ఆర్యవైశ్య యువమహాసభ

1945 - 46 సంవత్సరమునకు యస్. యస్. సుబ్బరాయుడు పి (కర్నూలులో ఇన్‌కంటాక్స్ ఆడిటర్) గారిని ఆర్యవైశ్య యువమహాసభాధ్యక్ష పదవికి సూచిస్తూ ఆర్యవైశ్య యువమహాసభ కేంద్ర సంఘంవారు కొల్లా కాశి విశ్వనాథంగారి అధ్యక్షతను సమావేశమై తీర్మానించారు.

రాత్రి 1942 ఆగస్టు తీర్మానం బుర్రకథను బాపట్ల పెద్దలాక దర్శంవారు చెప్పారు.

24 న అయ్యదేవర కాళేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగిన సభలో మాగంటి బాబు నీడుగారు మాట్లాడారు. నంతిగాయ దళం వారు బుర్రకథను చెప్పారు.

25 న స్త్రీలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడింది. సభకు ఆనుంటి రుక్మిణమ్మ అధ్యక్షతవహించారు. కొండా పార్వతమ్మ, చుచ్చుగంటి వెంకటరత్నమాంబ, పి. వంకటసుబ్బమ్మ, నీలం సుశీలమ్మ, మంచూరి రత్నమ్మగార్లు ఉపన్యసించారు.

ప్రసన్న స్థలమునకు కస్తూర్బా నగరమని పేరుపెట్టారు. మహాదేవదేశాయి, అబుల్‌కలాం ఆజాద్‌గార్ల చిత్రపటద్వారాలు ప్రవేశద్వారాలు.

TIMES HAVE CHANGED!

రోజులు మారినవి

క్రీ॥ పూ॥ 800 సం॥ల నాడు మొదట రికార్డు చేసిన సన్‌డయల్ ఆహాజ్‌ది. వెంటనే యీజిప్టులో గొప్ప స్తంభాన్ని కట్టిన తర్వాత, ప్రజలు సూర్యగమనమునుబట్టి తమ దినచర్యలు యేర్పరచుకొనుచు, ఒక మోటు రకము సన్‌డయల్‌లో వేళ తెలిసికొనేవాళ్లు.

ఈ సన్‌డయల్‌లు వేళ తెలిసికోటానికి మొదటి సాధనం. తరువాత శతాబ్దులలో, యీ సాధనాలు ఒకటి తర్వాత ఒకటి మారి, యిన్ని యేండ్ల అనుభవము పరిజ్ఞానము నిర్దుష్టమైన 'వెస్టెండ్' గడియారములకు మారినది. ఇవి పనిచేయుటలో ఖచితము. డిజైనులో అదునికమైనవి. పనితనములో నిర్దుష్టమైనవి.



ఇంపరేటర్
18 క్యా॥ గోల్డు (గోల్డు యిన్నర్ డోం)
ఓపెన్ ఫేస్ .... రు. 450.

రవాణా యిబ్బందులవల్ల, ప్రకటించిన రకము లన్నియు నప్పుడు చెయ్య సాధ్యపడకపోవచ్చును. మూడ్డనరకుంది నందవరకు ఆర్డరులను నరవరాచేయుటకు సర్వశక్తుల వినియోగించెదము. పేపరు కంట్రోలువల్ల కేటలాగు పంపలేనందుకు చింతిల్లుచున్నాము.

వెస్టెండ్ వాచ్ కంపెని, బొంబాయి అండ్ కలకత్తా

WEST END WATCH Co
Bombay • Calcutta

బెస్ట్ అండ్ కో. లిమిటెడ్ పోస్టుబాక్సు 64 మద్రాసు

కడుపు జబ్బులకు కారణము

జఠరరసము తగినంత లేకపోవుట

ఫలితములు

- అజీర్ణము
- విరేచనబద్ధకము
- అతిసారము
- జఠరసంబంధమైన జబ్బు
- రక్తహీనత మొదలైనవి

వాటికి చికిత్స

బై-గ్లిసరిన్ ఆసిడ్-పెప్సిన్

BI-GLYCERINE-ACID-PEPSIN

జబ్బుచేసినతరువాత—
ఒక మోతాదు బై-గ్లిసరిన్ ఆసిడ్-పెప్సిన్ ప్రతి భోజనానంతరము సేవించినచో జీర్ణశోకమునకు తోడ్పడును.

రుచికరముగా నుండు జఠరరసము

మీ కెమిస్టుగారి దొరకనియెడల దిగువ అడ్రసుకు వ్రాయుడు:

బెంగాల్ ఇమ్యూనిటీ కంపెనీ, లిమిటెడ్ :: కలకత్తా.

మీ అదృష్టంలో ఏమి వ్రాసివున్నది?

మీరు వచ్చే సంవత్సరములోగా శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమునకంటే ముందే తెలుసుకోవలెనంటే నేడే వచ్చే కాగ్దుమీద మీయొక్క అడ్రసు, ఎదోవక పువ్వుయొక్క పేరూ వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండునెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది? రూపాయలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడుదొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీపతులపొత్తూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగిండ్లీ, భూమి లేక ఆస్తి వలని సుఖము, ఎవరితోనైనా గొత్తస్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవనంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీకార్డు చేరనటేదీ లగాయతూ వచ్చే సంవత్సరంలో పల ఘటిల్లేవాటినీ వివరంగా అనగా మాసక్రమముగా వర్షఫలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి పావలాకు వీ. పీ. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయం కూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షచేసినచే తెలుస్తుంది మేము జ్యోతిషవిద్యలో ఎంతగట్టివాళ్లమైందీనీ! ఇది తప్పని గుర్తుపుచేస్తే ఇచ్చిన కిమ్మతు డబ్బు వాపసుచేస్తాం. 4 (2-30)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P .M.) Jallander City

సరస్వతీ బుక్ డిపో, బెజవాడ

(కురుకూరి స్వరాజ్య వెంకటసత్యనారాయణరావు)

స్టేజినాటకములు, ఉత్తమము లగు నవలలు, రాజకీయగ్రంథములు, కథలు, నాటికలు, శతకములు, హరికథలు, జ్యోతిషగ్రంథములు, వేదాంతగ్రంథములు, స్కూలు పుస్తకములు ఇంకా - మీకు పుస్తకములు కావలసినా విరివిగా సప్లయి చేయగలము. వర్తకులకు గ్రంథాలయాలకు బారీగా కమీషను ఇవ్వబడును.

ప్రొప్రయిటరు:
కురుకూరి సుబ్బారావు సన్,
సరస్వతీ బుక్ డిపో, బెజవాడ.

షెలెట్ క్విక్‌రిట్

నిల్వు కాగితానికి తాకగానే వ్రాయు స్వదేశిసిరాలలో ఇది శ్రేష్ఠమైనది. ఈ పేరు గ్యారంటీ సూచించును. పొంటన్ పెన్నుకు క్విక్‌రిట్ వాడుడు.

తయారుచేయువారు
షెలెట్ బ్రదర్సు,
8, లక్ష్మదాస్ వీధి, మదరాసు.
ఏజంట్లు కావలెను.



J. W. DEPOT'S
GRIPE TONIC.

A REAL BOON TO INFANTS
For the Disorders of Children

All sorts of Stomach disorders, Indigestion, Vomiting, Whoopting Cough, Constipation, Dysentry &c, and also general diseases arising at the time of Cutting their teeth will be cured by using our Tonic constantly

Dose · New Born infants Half a Tea-spoonful, 1 to 6 months 1 Tea-spoonful, 6 months above 2 Tea-spoonfuls Shake the bottle will before use.

జె. డబ్ల్యు. డిపో వారి
గ్రైప్ టానిక్

పిల్లల వ్యాధులన్నిటిని నివారించి నిజబల మొసగును.

ఏజెంట్సు:—వి. యస్. నారాయణ సన్సు, హెడ్డాఫీసు, కాకినాడ.

సోలు ఏజెంట్సు:— కేశవరాం అండ్ కో, నంబరు 336, బర్డ్‌స్ట్రీటు, మద్రాసు.

మహామేజ్ పిల్సు

అనలైన దాంపత్యసౌఖ్యమునకు

హానిలేకయే చురుకుగాను, గ్యారంటీగాను పనిచేయును. పిన్నలు పెద్దలుకూడ ఉపయోగింపచ్చును. సంపూర్ణయౌవనమునకు పదిమాత్రలుగల ఒకపెట్టె చాలును. ఏ వయసులోనైన, యే సమయాన గూడ ఒక మోతాదు అయినప్పటికి అద్భుతంగా గుణమిచ్చును "మహామేజ్ పిల్సు" అనగా - పేరొందిన డాక్టరు మహామేజ్ సైటో పిల్సు - ఈనాడే తీసికొనుట ప్రారంభించి, నిండు యౌవనము దాంపత్యసౌఖ్యము నెంచుకు పొందకూడదు. ధర పెట్టె 1-కి రు. 10 పోస్టేజి ప్రత్యేకము. అందరు పెద్దకెమిస్టులవద్ద దొరకును.

ఏజంట్లు: అప్పా అండ్ కో., 286, చైనాబజారురోడ్డు, మద్రాసు.

వజ్రములు సరజ్‌మల్సు

313, ఎస్‌ప్లనేడ్ * మద్రాస్.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.

సొమ్ము అపహరించిన నేరము

ముద్దాయి జామీను దరఖాస్తు నిరాకరణ

చిత్తూరు, జులై 26. సి. సుబ్రహ్మణ్య మొదలియారు తరఫున నిన్న సెషన్సు జడ్జి యెదుట ఎడ్వకేటు సి. వేంకటరమణ అయ్యంగారు జామీను దరఖాస్తు దాఖలు చేయగా పబ్లిక్ ప్రాసిక్యూటరు ఇ. చంద్రరావుగారు ప్రతిఘటించారు. చార్జిషీటు కాపీలలోగా జామీనుపై విడుదలకు నిరాకరిస్తూ జడ్జి దరఖాస్తు త్రోసివేశారు. లంచగొండితనము, యుద్ధ నిధి ద్రవ్యాపహరణము అనే నేరాల క్రింద సి. సుబ్రహ్మణ్యమొదలియారు 14 న అరెస్టు కాబడి రిమాండులో నున్నారు. అప్పటికి ముందు వీరు చిత్తూరు వస్త్రార్థికారిగా ఉండేవారు.

శ్రీ కృష్ణయాదవ యువజన సంఘ వార్షికోత్సవము

బందరు, జులై 24. మద్రాస్ మేయరు యస్. రాధాకృష్ణ పిళ్లెగారి అధ్యక్షతన నిన్న సాయంత్రము శ్రీకృష్ణయాదవ యువజనసంఘ వార్షికోత్సవము జరిగినది. పిళ్లెగారు నిన్న ఉదయం యీ ఊరు దేరినపుడు యీ సంఘమువారు పెద్ద టపాకాయలు పుచ్చేశారు. సాయంత్రం పట్టణకాంగ్రెసు సమితి వారు సన్మానించిన తరువాత యీ ఉత్సవము జరిగినది.

శ్రీకృష్ణయాదవ యువజన సంఘమువారు రాధాకృష్ణపిళ్లెగారికి సన్మాన పత్రం సమర్పించారు. యాదవులు చదువులలో వెనకబడి యున్నారనియు, వారి నివేశస్థలాలు పరిశుభ్రంగా ఉండవలెనియు విద్యావంతులైతేనే యీ సంస్థయులు యితరులతో సమానస్థాయిగా సంపాదించుకోగలరనియు మ్యునిసిపల్ వైస్‌చైర్మన్ కె. వి. రమణయ్య నాయుడుగారు ఉపన్యసిస్తూ వివరించారు.

సభాధ్యక్షుడు ఉపన్యాస క్రమంలో యాదవ సంఘాభివృద్ధి విద్యావ్యాప్తినిబట్టి యుండునన్నారు. మంచిపాలు లభ్యమయేలాగున మ్యునిసిపాలిటీవారు తగు జాగ్రతల విషయమై శ్రద్ధ చేయవలెనని చెప్పారు.

ఇనీవల ఎలక్ట్రిక్ షాకువల్ల కాలం చేసిన (కొ ఆపరేటివ్ పాలసంఘ స్థాపకుడు) సి. నరసింహముగారి పటమును శ్రీ పిళ్లెగారు నెల్లడిచేస్తూ వారు యాదవులకు చేసిన సేవను కొనియాడినారు.

సంఘ కార్యనివేదిక చదివిన అనంతరము సభవారు కొన్ని తీర్మానాలు చేశారు. కీ. శే. సి. నరసింహముగారికి శాశ్వతకీర్తి కొందవలసిన పరిహారం ఇప్పించగోరినారు. గొల్లపీఠి, గొల్లగూడెము అను పేరుబల్లలు తీసివేసి యాదవపదము ఉపయోగించవలెనన్నారు.

నిన్న పసుప్రదర్శనములో గెలిచిన వారికి రాధాకృష్ణపిళ్లెగారు బహుమతులిచ్చారు. సన్మానపత్రంలో యాదవ సంఘంవారు పెండివస్తువు ఒకటి సమర్పించారు. స్థానిక పద్మశాలీలును పెండిగిన్నె బహూకరించారు. వందనవాచకంతో సభ ముగిసినది.

మదరాస్ మేయరుకు బందరు పురసంఘ సన్మానం

బందరు, జూలై 24: మచిలీపట్నం పురపాలక సంఘమువారు నిన్న సాయంత్రం మదరాసు మేయరు ఎం. రాధాకృష్ణపిళ్లెగారిని సన్మానించినారు. సన్మానపత్రమునకు బదులు చెబుతూ, స్థానిక సంస్థలు ప్రజాప్రభుత్వ నిర్వాహమునకు తర్ఫీదు స్థలములని రాధాపిళ్లెగారు చెప్పారు. పిట్టి పరిపాలన బాగులేదని రద్దుచేయుట పాడిగాదు. రద్దుచేసేబదులు తిరిగి ఎన్నికలు పెట్టడం మంచిది. యుద్ధపరిస్థితులను బట్టి పల్లెప్రజలు నగరాలు జేరుతున్నందునను, ఇతరంగాను పట్నాల జనాభా హెచ్చిపోయి స్థానికసంస్థల ఆయంచాలక తగినవసతులు లభించకున్నపనియు కనుక సర్కారువారు అమ్మకం పన్ను స్థానిక సంస్థలపరం చేయవలెననియు పిళ్లెగారన్నారు.

పోలీసు సబ్‌ఇనస్పెక్టరుకు జరిమానా

నుజ్జాల పోలీసు సబ్ ఇనస్పెక్టరు గాజుల బాపయ్యనాయుడుగారు, స్వాతంత్ర్యదినోత్సవం (26 జనవరి 1945) నాడు యింటిమీద కాంగ్రెసుజండా ఎగరవేశారని పట్టిల నరసింహంగారిని పోలీసుస్టేషనుకు పిలిపించి, కొట్టి, తిట్టారని పై సబ్ ఇనస్పెక్టరుపై గుంటూరు ఎడిషనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటుగారి వద్దట దాఖలయిన కేసు మేజస్ట్రేటు విచారించి, (జులై 18 న) ముద్దాయికి 25 రూపాయలు జరిమానా విధించారు.

ఫిర్యాదితరఫున ఎస్. వి. ఎల్. నరసింహం, తమను గోపాలకృష్ణమూర్తిగార్లు ముద్దాయి తరఫున జోక్యులవర్ల హనుమంతరావు, రింటాల సుచ్చేశ్వరరావుగార్లు వాదించారు.

రాష్ట్రవార్తలు

రాజమండ్రి

తూర్పుగోదావరి చేనేత సంఘ కార్యవర్గపు ఇనుముర్తి వీరభద్రరావుగారి అధ్యక్షతన 21, 22 తేదీలలో రాజమండ్రిలో జరిగినపుడు రాష్ట్రసంఘ తీర్మానం ప్రకారం కమ్యూనిస్టులు వర్గరాల వారిని తొలగించి తీర్మానించారు. నేతబట్టల కంట్రోలుకు అనుమతి తెలిపారు. నెలసరి నూలు కోటా సరఫరా చేయుచవలెననియు పత్తి ధరలనుబట్టి నూలుధరలు ఖరారు చేయవలెననియు, టోకు, చిల్లరవర్తకులకు నూటికి 15 వంతులు లాభం ఏర్పాటుచేయవలెననియు తీర్మానించారు.

జిల్లాకలెక్టరు ఎస్. విరూపాక్ష శ్రేష్ఠిగారి అధ్యక్షతన వైశ్యసేవాసదనమున 12 న నారాయణరామలింగయ్యగారి వర్ధంతిసభ జరిగినది. సూమిడిసుబ్రహ్మణ్యం, మల్లెంపూడి అప్పారావు, ఆగుర్తి భాస్కరమ్మ మున్నగువారు స్వర్గతుని జీవితధర్మాలను గురించి చెప్పారు. చేవరు రామమోహనరావుగారు వైశ్యసేవాసదనమునకు సాలీనా విరాళం ఇస్తామన్నారు.

తూర్పుగోదావరి కమర్షియల్ మ్యూనియం ఎసోసియేషన్ వార్షిక సమావేశము 23 న వాడ్రేవు వెంకటప్పారావుగారి అధ్యక్షతన విక్రమహాలులో జరిగినది. దసరా పండుగలలో చిత్రకళా ప్రదర్శనము చేయనిశ్చయించారు.

విశాఖపట్నం

జగన్నాథస్వామివారి రథయాత్రాది ఉత్సవములు జులై 11 నుంచి 22 వరకు వైభవంగా జరిగినవి.

23 న కొన్నలగడ్డ రామలింగయ్యగారి అధ్యక్షతన జరిగిన సభలో కాంగ్రెసుకు, కమ్యూనిస్టుపార్టీకి సమ్మతి ఉండవలెనంటూ ఒకరిద్దరు ఉపన్యసించారు.

సి. బి. యం. హైస్కూలు ఫస్ట్ ఎసిస్టెంటు యం. యల్. నరసింహులుగారు బందరు ఆంధ్రసైంటిఫిక్ కంపెనీ లేబరేటరీ కెమిస్ట్‌గా పోతూన్న సందర్భమున హైస్కూలు విద్యార్థులు అల్పవింగుచేసి నెండికప్పు, పళ్లెరము, సన్మానపత్రము ఇచ్చి సత్కరించారు.

విశాఖపట్నం జిల్లాబోర్డు సమావేశము జులై 26 న సి. జగన్నాథరాజుగారి అధ్యక్షతన జరిగినపుడు బోర్డు ఉద్యోగస్థులందరకు సర్కారువారు నిర్ణయించిన ప్రకారము కరవుభత్యం మంజూరుచేస్తూ తీర్మానం చేశారు.

ఇచ్ఛాపురం

ఇండియన్ మెడికల్ ఎసోసియేషన్ ఆంధ్రశాఖ అధ్యక్షుడు డాక్టరు పొలకోజేటి నరసింహమూర్తిగారు ఇచ్ఛాపురం డాక్టర్ల సభలో ఉపన్యసిస్తూ ఉత్తరవిశాఖ పరిస్థితులు వివరించారు. మెడికల్ ఎసోసియేషన్‌లో డాక్టర్లు సభ్యులుగా చేరవలెనని విన్నవించారు. ఈ సభకు డా॥ ఆర్. యం. పాత్రో గారు అధ్యక్షతవహించినారు. కపిలేశ్వర దాసువారు అధ్యక్షత వహించిన మరొకసభలో గురుమూర్తిగారు ఆరోగ్య, ఆహార విషయములనుగురించి ఉపన్యసించారు.

పెనుకొండ

పెనుకొండలో ఏప్రిల్ 2 న ఏర్పాటైన సాయిమండలి మందిర నిర్మాణమునకు ప్రయత్నములు జరుగుచున్నవి. ఈ మండలికి కె. రంగారావుగారు అధ్యక్షుడు. బి. వి. బి. రామన్‌గారు ఉపాధ్యక్షుడు, యస్. వెంకప్పగారు కార్యదర్శి, డి. శ్రీరాములుగారు కోశాధికారి, ఆర్. గోపాలకృష్ణన్, పి. నరసప్ప, పి. తిరుమలప్ప, పి. నాగిరెడ్డి, కురుకి సుబ్బయ్య, పి. లక్ష్మీనారాయణరెడ్డి, కె. వి. శ్రీనివాసరెడ్డిగారలు కార్యసంఘ సభ్యులు.

ముదునూరు

పండితరామానందశర్మగారి అధ్యక్షతను జులై 10 న హిందీసభ జరిగింది. వేమూరు ఆంజనేయశర్మగారు సభను ప్రారంభించారు. శ్రీమతులు అన్నే రాజ్యం, శ్రద్ధాదేవిగారలు, గోపరాజు రామచంద్రరావు మొదలయినవారూ మాట్లాడారు. పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికేట్లు యిచ్చారు.

కాజలంకటేశ్వరరావుగారి అధ్యక్షతను జులై 19 న జరిగిన సభలో, మొవ్వ వెంకయ్యగారి మరణానికి చింతిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

విశాఖపట్నం

కందర్ల రామబ్రహ్మంగారి అధ్యక్షతన విశాఖపట్నం క్షేమసమాజ ప్రతినిధులసమావేశము జరిగినపుడు క్షేమసమాజం-హెడ్ ఆఫీసు విశాఖపట్నం అని పేరు మార్చినారు. సమాజమును, శాఖలను పరిపాలించుటకు కేంద్రపాలకవర్గమును ఎన్నుకొన్నారు.

గుంటూరు

గుంటూరు బజారులోగాని కొ ఆపరేటివ్ స్టోర్సులోగాని వారంతోజులనుంచి పంచదార దొరకడంలేదు, పంచదార నిలవఉంచిన స్థానికాధికారులు అమ్మకానికి విడుదల చేయకున్నారని తెలుస్తున్నది.

రాజమండ్రి

పులపర్తి పోనయ్యగారి అధ్యక్షతన రాజమండ్రి పట్టణ యువజన కాంగ్రెసు సార్వసమావేశము జులై 26 జరిగినది. చామకూరి శ్రీనివాసరావుగారు అధ్యక్షుడుగను, లంకరాములుగారు ఉపాధ్యక్షుడుగను, రాయపూడి రామకృష్ణరావుగారు కార్యదర్శిగను మాదాబత్తుల సింహాచలంగారు సహాయ కార్యదర్శిగను ఎన్నికలు జరిగినవి. పక్షపత్రిక ఒకటి నడుపనిశ్చయించుకున్నారు.

నెల్లూరు

సివిల్ సప్లయిస్ కమిషనర్ ఏ. యఫ్. డబ్ల్యు. డిక్సన్‌గారు 23 న నెల్లూరు జేరి సర్కారీ స్టోర్ డిపోలను, బిల్‌మర్చంట్ కట్టెలు, బొగ్గుల డిపోలను తనిఖీచేశారు. 24 న పురప్రముఖులతో సంప్రదించారు.

చనుగొండ్ల

కర్నూలుజిల్లా పెనుగొండ్ల (కోడుమూరుపోస్టు) గ్రామంలో అఖిలభారత సాయిసదనం అనే అనాథ శరణాలయం స్థాపించిన శ్రీమతి జి. యస్. దేవమ్మగారు గుంటూరు, కృష్ణ, గోదావరి జిల్లాలలో పర్యటనం చేస్తున్నారు. ఆ యా మండలాలవారు యీసంస్థకు ధనసహాయం చేయవలసినదని సదరు సదనం కార్యదర్శి గుంటూరునుంచి వ్రాస్తున్నారు.

తెనాలి

తెనాలిపట్టణ కళావంతుల సుజీవనసహకార సంఘ డైరెక్టర్ల సమావేశము బొద్దుకూరపాటి సుబ్బరాయుడుగారి అధ్యక్షతన జరిగినది. తెనాలిపట్టణ కళావంతుల యువసంఘ సమావేశము కూడ జరిగినది. కెండంటిలోను కీ॥ శే॥ భాస్కర్ల ఈశ్వరుడుగారి మృతికి విచారపడుతూ వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

తెనాలిలో కందిపప్పు ఎవరూ అమ్మరాదని సర్కారువారు టపటమా మూలమున నెల్లడిచేసిన తర్వాత ఈ ఊరిలో కందిపప్పు కరువు ఏర్పడినది.

బారుప

అగ్నికుల క్షత్రియ మహాసంఘంవారు 21 న తెప్పల దానయ్యగారి అధ్యక్షతను సభ చేసినారు. బందరు వాస్తవ్యులు, పెద నింగు వెంకట రంగయ్యగారి భార్య అలివేలు మంగమ్మగారి మృతికి విచారపడి వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు.



మీకు కావలసిన రైసు హల్లర్లు, పిండి మిషనులు, నీళ్ళాయ మిషనులు, పంపు సెట్లు, వీటికి సంబంధించిన యితర స్పేర్ సామానులు, బెల్టింగు, పుల్లీ తదితర మెషినరీ సామానులకు మాకు వ్రాయండి.

ది పాపులర్ మిల్లు స్టోర్సు,
5, సెంబుదాస్ వీధి, జి. టి. మదరాసు.

సుస్సీస్

చారు పొడి, సాంబార్ పొడి, అన్నంలోనిపొడి

మీరు నిత్యమును వాడుచున్నారా? లేనిచో వెంటనే వాడుడు. మీ భోజనము ఆరోగ్యముగాను రుచిగాను, సువాసనగాను యుండును.

సుస్సీస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ,
గాంధీనగరం, బెజవాడ.

సుకుమారమైన చర్మానికి యెక్కువ రక్షణ కావాలి

ప్రతి కోమలమైన శిశువు చర్మాన్ని కూటికూర సబ్బు Cuticura Soap కాపాడును.



కూటికూర సబ్బు

CUTICURA SOAP

భద్రతకు - పూచికి ఈ కంపెనీలో బీమాచేయుడు

ది ఆర్యన్ చాంపియన్ యిన్స్యూరెన్సు కం॥ లి॥
7-10, యెల్ఫిన్‌స్టన్ సర్కిల్, ఫోర్టు, బొంబాయి.

క్రమాభివృద్ధి నొందుచున్న బీమా సంస్థ.

దక్షిణ యింకియాకు లీగ్ యేజంట్లు:

ఆర్. బాలునాయుడు, సింగపట్లూరు, పోస్టు, కోయంబత్తూరు.

ఆకర్షణీయమైన యేజన్సీషరతులకు, చీఫ్‌యేజంట్లకుగాని, హెడ్డాఫీసుకుగాని వ్రాయుడు.

డి. ఎం. కుంతా
మేనేజరు.

బి. హెచ్. పటేల్,
మేనేజింగు డైరెక్టరు.
(Ind)



"కనుక నీవు నిలువచేసిన ధనములో సగము భాగముతో ఒక స్థలమునుకొని, తక్కిన సగముతో దుస్తులు, నగలు ఇత్యాది చిల్లర వస్తువులు కొనియుంటివి. అవును. అప్పటికి ధరలు హెచ్చగుచున్నవి. నీవు గూడ సరకును తరుణములోకొని హెచ్చు ధరలకు తిరిగి అమ్మి సులభముగా డబ్బు చేయవచ్చుననియనుకొంటివి. కాని, ధరలు పెరుగుటకు బదులు రానురాను తగ్గుటవలన నీకెంతో ధననష్టము కలిగినది. ఆ సమయమున 'నేను నీకు అట్లగునని చెప్పియేయుంటిని" విషయములను బాగుగ తెలిసినవాడూ, నేర్పరియైన వ్యాపారస్థుడూ గనుక బ్యాంకు మేనేజరు నష్టకరములు నిలుకులేనివి తన మార్గముల పెట్టబడిని పెట్టవలదని హెచ్చరించెను, ఏలనన ధరలయొక్క ధోరణిని బట్టి చూచిన అవి రానురాను క్షీణించునుగాని, హెచ్చవు. నేడు గూడ వాని సలహా అదియే. నీయొక్క బ్యాంకు మేనేజరునడిగిచూడుము.

రేపటికై నేడే జాగ్రత్త వహింపుము
చేతనైనంత పొదుపు చేయుము

నేటి పెట్టుబడులలో ప్రశస్తమైనవి. భద్రమైనవి. ఏవియన:- నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్టులు సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు ప్రభుత్వపు అప్పులు ఇన్‌స్యూరెన్స్, కోఆపరేటివ్ సొసైటీలు పోస్టుఆఫీసు సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్లు నీ ధనమును, భూమి, ఆస్తులు, ఇండ్లు, తయారు వస్తువులు సరకులు నగ నాణ్యములు కొనుటలో వెచ్చించరము వాని ధరలు దిగి పోవుటకు అవకాశమున్నది భవిష్యత్తునకై భద్రముగానిలువ చేయును చేయగలిగినంత నిలువచేయుము కాని నీవు నిలువచేసిన ధనమును భద్రపై. నీకు అవసరమగునప్పుడు అందుకాలలోనుండువానిలో పెట్టుబడిపెట్టుట మాత్రము జప్తియుండు ఉంచుకొనుము

గవర్నమెంటు అఫ్ ఇండియా పైనాన్సు డిపార్టుమెంటు వారిచే ప్రచురింపబడినది

AAA 1.1